# చంద్రబాబు నాయుడు పుణ్యమా అని అవ్వ తాతలకు ఇబ్బంది

## కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో అన్ని ప్రాజెక్టులను ముందుగానే పూర్తిగా నింపడం వల్ల నియోజకవర్గంలో ఎక్కడ నీటి ఎద్దడి అన్నది లేకుండా చేసామని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి  అన్నారు. ఆదివారం ఆయన సింహాద్రిపురం మండలం భానుకోట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లింగాల మండలంలోని అంబకపల్లి ఆవుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో అన్ని ప్రాజెక్టులను పూర్తిగా నింపడం జరిగిందని అందువల్ల గత 18 నెలలుగా వర్షాలు లేకపోయినా నీటి ఎద్దడి లేకుండా ప్రాజెక్టులను నింపడం వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున వాలంటీర్లు పెన్షన్ ఇస్తున్నారని  చంద్రబాబు నాయుడు ఎన్నికల కమిషన్ కు పిటిషన్ పెట్టి తాత్కాలికంగా వారిని విధులు నిర్వహించకుండా చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు పుణ్యమా అని ఏప్రిల్, మే రెండు నెలలు సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని. రెండు నెలలు వేసవికాలం కావడంతో అవ్వ తాతలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని జగన్ ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో చంద్రబాబు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాడని అన్నారు.


17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

01 సోమవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

● ప్రజలు ఇబ్బందులు పడవలసిందేనా? ● నత్త నడకన పనులు ● జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే అష్ట కష్టాలు ● రాజంపేట రాయచోటి మధ్య అధ్వానంగా రహదారులు


2 లో




# అభివృద్ధికి పట్టం కట్టండి

●జగనన్న సంక్షేమ పథకాలతో శిబ్యాలలో ఆనంద హేళ ●జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం ●అడుగులేసిన అభివృద్ధి ●ఆదరించండి..ఆశీర్వదించండి ●శిబ్యాలలో జనంతో మమేకం ●ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: జగనన్న పాలనలో  ప్రతి ఇంటా సంక్షేమం అందింది పల్లె పల్లేనా అభివృద్ధి అడుగులు వేసిందని  ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామంలో స్థానిక నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని గువ్వల హరిజనవాడ, వడ్డెపల్లె, పోల్ రెడ్డిగారిపల్లె, మంగళ పల్లె, పాత అనుంపల్లె, రోడ్డులో  అనుంపల్లె, భోగ్యంపల్లె, మల్లయ్య గుంట పల్లె, అన్నంరాజుగారిపల్లె, గొళ్ళవాండ్లపల్లె, కుమ్మర పల్లె లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.  జగనన్న పాలనలో జరిగిన మేలును  వివరిస్తూ, మరింత మెరుగైన పాలన కోసం, మరిన్ని సంక్షేమ ఫలాల  కోసం మరో మారు జగనన్నను ఆశీర్వదించాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరొక అవకాశం ఇవ్వాలని ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి లను మరో మారు ఆశీర్వదించాలని శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థించారు.


మిగతా 2 లో


# మాధవి రెడ్డా మజాకా

# సై అంటె సై



● ప్రచారంలో దూసుకెళ్తున్నాం మహిళ నేత ● కడపలో సత్తా చాటేందుకు ప్రణాళికలు ● వైసీపీతో డి అంటే డి ● ఈసారి హెూరాహెూరి తప్పదు అంటున్న విశ్లేషకులు

ఆమె మొన్నటి వరకు ఒక రాజకీయ కుటుంబానికి కోడలిగా, ఒక రాజకీయ నాయకునికి భార్యగా, కుటుంబంతోపాటు వ్యాపారాలను చూసుకుంటూ ఉన్న అతి కొద్ది మందికే తెలిసిన మహిళ. అయితే ఎప్పుడైతే కడప అసెంబ్లీ బరిలో దిగాలని నిర్ణయించుకున్నారో ఆ రోజు నుంచి ఆమె కడపలో తన రాజకీయాన్ని ప్రారంభించారు. ఆమె పేరే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి సతీమణి.


2 లో






# వేసవిలో వరం తాటి ముంజలు

## పోషక విలువలు గల ఆహారం - పలువురు బతుకుదెరువు

## వేసవిలో ప్రియమైన ఆహారం - సకల రోగాల నివారిణి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: తాటి ముంజలు ఒకప్పుడు గ్రామాలలో గంపలతో తీసుకువచ్చి తక్కువ ధరకే అమ్ముతుండేవారు. అయితే రాను రాను మారుతున్న పరిస్థితులను బట్టి ప్రస్తుతం తాటి ముంజలు మునిపటి లా చౌకగా అయితే దొరకవు కానీ వేసవి వచ్చిందంటే చాలు ఊర్లలో విక్రయిస్తుంటారు. అసలు వేసవిలో ప్రజలకు దొరికిన వరం లాంటి ఆహారం ఈ తాటి ముంజలు. మండువేసవిలో దొరికే ఈ తాటి ముంజలను తినడం వలన వేసవిలో ఎదురయ్యే అనేక సమస్యలను అధిగమించవచ్చని స్వయంగా వైద్యులే తెలియజేశారు. అలాగే వివిధ రోగాలను అదుపులో ఉంచేందుకు ఈ తాటి ముంజలు ఉపయోగపడతాయని ఇదివరకే పలువురు తెలియజేశారు. ఒకప్పుడు ఈ తాటి ముంజల రేటు డజను 20 నుండి 25 రూపాయలు ఉండేది, అయితే రాను రాను పరిస్థితులు మారిపోవడం, తాటి ముంజలు లభించడం కష్టం కావడంతో ప్రస్తుతం రేటు డజన్ 100 నుండి 120 పలుకుతుంది. ఇంత రేటు ఉన్న తాటి ముంజులు కనిపిస్తే చాలు ప్రజలు ఎగబడుతూ వేసవిలో ముంజల రుచి చూసేందుకు భారీగానే కొనుగోలు చేస్తున్నారు. వేసవిలో పిల్లలకు పెద్దలకు ఎంతో ఇష్టమైన ఈ ఆహారం ప్రస్తుతం వేసవి కావడంతో అన్ని ప్రాంతాలలోనూ లభిస్తుంది. వేసవి తాపాన్ని తీర్చడానికి, వివిధ రకాల జబ్బులను అదుపులో ఉంచడానికి ఉపయోగపడుతుండడంతో అస్సలు తాటి ముంజలు కేవలం వేసవిలో దొరికే పదార్థంగానే ప్రజలు చూస్తున్నారు గాని, దాని విలువ తెలిస్తే



మాత్రం ఎంత రేటు అయినా పెట్టి కొనేందుకు ప్రజలు సిద్ధమవుతారు. ఆరోగ్య ప్రదాయనిగా పిలిచే తాటి ముంజలు ప్రస్తుత వేసవిలో అందుబాటులో ఉండడంతో ప్రజలందరూ కొంచెం ధర ఎక్కువైనా కొనుక్కొని తింటే ఎక్కువ లాభాలు ఉన్నాయని, కావున ధర చూడకుండా కాయను చూసి ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవాలని పలువురు ఆరోగ్య సలహాదారులు తెలియజేస్తున్నారు. మరి వేసవిలో వరం లాంటి తాటి ముంజలను మీరు రుచి చూడండి.

# సై అంటే సై

మొదటిపేజీ తరువాయి

తెలుగు దేశం

కడపజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రాజకీయాల్లో రాణించాలంటేనే చాలామంది తలనొప్పి అనుకుంటూ తప్పుకుంటున్నారు. అదే ఒక మహిళ అయితే ఎంత కష్టమో అందరికీ తెలిసిన విషయమే. అయితే అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ప్రస్తుతం రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కడప అసెంబ్లీ పరిధిలోని ప్రజల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇటీవల కాలంలో కడప అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు జరిగిన గొడవలు అన్ని ఇన్ని కావు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా కడప అసెంబ్లీ నియోజక వర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు మాధవి రెడ్డితో పాటు ఆమె కుటుంబ సభ్యులు కూడా తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రజల్లో మాధవరెడ్డి గురించి ప్రత్యేక చర్చలే కొనసాగుతున్నాయి. క్యాడర్ కి అండగా ఉండడంలోనూ, టిడిపిని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలోనూ, సమస్యలను ఎత్తిచూపడంలోనూ మాధవి రెడ్డా మజాకా అనే రీతిలో ఆమె కడప బరిలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఇటీవల వైఎస్ఆర్సిపి నాయకులు ఎక్కువగా మాధవి రెడ్డి పై ట్రోల్స్ చేస్తూ, భారీగా విమర్శలు ఎక్కువ పెడుతూ ప్రచారం చేస్తున్నారంటే మాధవి రెడ్డి కడప లో కొనసాగిస్తున్న జోరు అర్థం చేసుకోవచ్చని పలువురు టిడిపి నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### ప్రచారంలో తగ్గేదే లే

టిడిపి తరపున అసెంబ్లీ అభ్యర్థిగా కడల పరిధిలోకి దిగిన మాధవరెడ్డి ప్రచారంలో తగ్గేదే అంటూ దూసుకెళ్తున్నారు. ఆమె ప్రచారం ఎలా ఉంది అంటే ముక్కు సూటిగా సమస్యలను ఎత్తిచూపుతూ, టిడిపి అధికారంలోకి వస్తే ఏమి చేయగలమో వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. భర్త శ్రీనివాసుల రెడ్డి ఏర్పాటుచేసిన గ్రౌండ్లో సక్సెస్ ఫుల్ ప్లేయర్ గా ఆమె ముందుకు వెళ్తున్నారు. ఇటీవల చాలాచోట్ల ఆమె ప్రచారానికి అద్భుత స్పందన లభించడంతోపాటు పలువురు మద్దతు పలుకుతుండడం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో కడపలో హెూరా హెూరి తప్పదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానిక ఒక మహిళ నేత కడప పరిధిలో దూసుకుపోతూ అధికార పార్టీకి మాత్రం దీటైనా జవాబు ఇస్తున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### గెలుపు మాధవి రెడ్డి దే

కడప అసెంబ్లీ నియోజకవర్గం లో ఈసారి గెలుపు మాధవి రెడ్డి దేనని, ఇంతకాలం సరైన అభ్యర్థి లేక వైసిపి విజయం సాధించిందని, ఈసారి మాత్రం మాధవరెడ్డి చేతులో వైసీపీ అభ్యర్థి ఓటమి తప్పదని టిడిపి నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటమి భయం తోనే మాధవరెడ్డిని అడ్డుకునేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, ఎవరు ఎన్ని చేసినా ఈసారి గెలుపు మాత్రం టిడిపిదేనని , శ్రీనివాసులు రెడ్డి ,మాధవి రెడ్డి ల ప్రచార హెూరు కడప లో జోరుగా కొనసాగుతుందని, విజయ దుందుభి మోగించే వరకు ఈ హెూరు ఆగదని పలువురు టిడిపి నాయకులు తెలియజేశారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి

మొదటిపేజీ తరువాయి

### పెన్షన్ పై చంద్రబాబు కుట్ర.
### పల్లె పల్లెనా అవ్వా తాతల ధ్వజం

సీఎం జగన్ పై కక్షతో పేదలను ఇబ్బంది పెట్టేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని శిబ్యాల గ్రామంలోని అవ్వాతాతలు ధ్వజమెత్తుతున్నారు. చంద్రబాబు అండ్ కో వారి ఒత్తిడికి తలొగ్గి వాలంటీర్లు సంక్షేమ పథకాలు పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం బాధాకరమంటూ అవ్వా తాతలు ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తీరుతో అవ్వాతాతలు, వికలాంగులు, సంక్షేమ పథకాలు తీసుకుంటున్న లబ్ధిదారులు బలవుతున్నామంటూ, ఇప్పటికైనా ఈసీ తన నిర్ణయాన్ని సమీక్షించాలని, వృద్ధులు, వికలాంగులకు అవస్థలు లేకుండా చూడాలని కోరారు. వాలంటీర్ల సేవలు నిలిపివేయించిన నీఛుడు చంద్రబాబు అంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పెత్తందారీ పోకడలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వృద్ధులు, వివిధ వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వంలో చూడలేదన్నా..
### రూ 20 కోట్ల మేర సంక్షేమ పథకాల లబ్ది పొందాం..
### జగనన్న కు ఓట్లు వేసి రుణం తీర్చుకుంటాం..
### శ్రీకాంత్ రెడ్డికి ముక్తకంఠంతో తెలిపిన శిబ్యాల గ్రామ ప్రజలు...

జగనన్న ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలను తాము ఏ ప్రభుత్వంలో చూడలేదని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట శిబ్యాల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా శిబ్యాల గ్రామంలోని 1870 కుటుంబాలకు కుల, మత, వర్గం, రాజకీయాలకతీతంగా రూ.20 కోట్ల మేర లబ్ది చేకూరడంపై ఇంటింటా ఆనందం వ్యక్తం చేశారు. ఈ పథకాల ద్వారా ఎంతో లబ్ది పొందిన తాము జగనన్నకు ఓట్లు వేసి, మరో సారి సీఎం ను చేసి రుణం తీర్చుకుంటామంటూ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి కి వివరించడం విశేషం.

ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, డా సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి నారాయణరెడ్డి, సర్పంచ్ నాగవేణి నాగేశ్వరావు, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, శంకరన్న, పగడల.సాయిరాం, నాగరాజు, రఘునాథ్ రెడ్డి, మాజీసర్పంచ్ రఘునాథ్, శ్యాముధ్, నరసింహులు, శంకర్ రెడ్డి, భద్రరాజు , మాధవరం రమేష్ రెడ్డి, రెడ్డి రామ్, పగడాల.రాజేష్, వెంకటేశ్వర రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, హరినాథ్ రెడ్డి, సాంబ, మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ అమర, రంగా రెడ్డి, సెట్టిగారి .వెంకటేశ్వర్లు, నవీనరాజు, గుగ్గిళ్ల.వెంకటయ్య, వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాములు, సి ఎల్ నరసింహులు, ముదిరాజ్ యువసేన జిల్లా సంఘ అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, సాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, ఏవి రమణ,సిబ్యాల గ్రామ నాయకులు అధికారులు పల్గన్నారు

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: రాజంపేట ప్రజలు ఏం పాపం చేశారో తెలియదు కానీ, చేతి దాకా వచ్చిన మెడికల్ కాలేజీ పోయి, జిల్లా కేంద్రాన్ని కోల్పోయి అన్ని విధాలా నిరాదరణ గురయ్యారు. అయిందేదో అయింది కనీసం జిల్లా కేంద్రం అయిన రాయచోటికి వెళ్లి తమ పనులైనా చేసుకుందామంటే రాజంపేట రాయచోటి మధ్యలో గల రహదారిని చూస్తే మాత్రం ఒళ్ళు హూనం అవ్వాల్సిందే. ఎప్పుడో రాయచోటి జిల్లా కేంద్రం ప్రకటించిన సమయం రోడ్డును అభివృద్ధి చేస్తామని చెప్పి, ఇప్పటికీ నత్తనడకన పనులు చేయడంతో వాహనదారులకు ప్రజలకు ఈ మార్గంలో జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. జిల్లా కేంద్రానికి పార్లమెంట్ కేంద్రానికి మధ్య కనీసం రహదారిని కూడా అభివృద్ధి చేయకుండా, చేద్దాం చూద్దామని ధోరణిలో నాయకులు అధికారులు వ్యవహరించడంతో రాజంపేట రాయచోటి మధ్య గల రహదారి అభివృద్ధి ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి లా తయారయింది. ఇప్పటికే జిల్లా కేంద్రాన్ని కోల్పోయిన బాధలో ఉన్న రాజంపేట వాసులు రాయచోటికి వెళ్లాలంటే మాత్రం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల్లో వెళ్లేవారు ఈ మార్గం గుండా వెళితే తప్పనిసరిగా ఇబ్బందులు పడవలసిందే. అక్కడక్కడ కొద్ది మేర రోడ్డు వేసి మిగిలిన ప్రాంతాలలో అటు ఇటు వైపు చదివిన చేసి సింగిల్ రోడ్డును అలాగే వదిలేయడంతో ప్రజలు అన్నయ్యగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కడెక్కడో అభివృద్ధి చేశామంటూ చెప్పుకునే పాలకులు జిల్లా కేంద్రానికి పార్లమెంట్ కేంద్రానికి మధ్య ఉన్న రహదారిని అభివృద్ధి చేయలేక నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే రాజంపేట వాసులు జిల్లా కేంద్రానికి వచ్చేందుకు కూడా ఎన్ని ఇబ్బందులు పడాలా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికైనా త్వరగా రాజంపేట రాయచోటి రోడ్డు అభివృద్ధి పరుస్తారో లేక ఎంత అన్యాయం చేసినా రాజంపేట వాసులు సైలెంట్ గా ఉన్నారు ఈ రహదారి అభివృద్ధిని గాలిపదిలేస్తారో వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ :మదనపల్లి బసినికొండ గంగమ్మ గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బాదితుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల వివరాల ప్రకారం.. మదనపల్లి పుంగనూరు రోడ్డు లోని బస్సుని కొండ గంగమ్మ జాతర శనివారం రాత్రి ప్రారంభమయింది. ఈ జాతరకు స్థానిక సొసైటీ కాలనీ కుర వంకలో మున్సిపాలిటీ కుళా యిలకు నీళ్లు వదిలి లైన్మెన్ బసిని కొండ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో ఉండే శంకర (48) తన భార్యతో కలిసి అమ్మవారి దర్శనానికి వెళ్ళాడు. ఆదివారం వేకువజామున దంపతులు ఇంటికి వస్తుండగా, స్థానిక తట్టి వారి పల్లిలో ఉండే అమృత్ కుమార్ (20) బైక్ లో వస్తూ రోడ్డు పక్కన నడిచి వస్తున్న దంపతులను రింగ్ రోడ్డు వద్ద ఢీకొన్నాడు. ప్రమాదంలో దంపతులతో పాటు అమృత కుమార్ తీవ్రంగా గాయపడి కోమలోకి వెళ్ళాడు. బాధితులను స్థానికులు ఆటోలు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, ప్రథమ చికిత్స అనంతరం అమృత కుమార్ పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేశారు.. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

## ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



లింగాల, మేజర్‌న్యూస్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం బలి మరొకరికి తీవ్ర గాయాలు. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం కడప సర్వజన ఆసుపత్రికి తరలింపు. వివరాల్లోకి వెళితే తెలంగాణ లోని భద్రాచలం మునుగోడు గ్రామానికి చెందిన సాగర్, బ్రతుకుతెరువు కోసం విద్యుత్ మరమ్మతుల పనిచేయడానికి గత నాలుగు సంవత్సరాల నుండి విద్యుత్ కాంట్రాక్టర్ రమణారెడ్డి దగ్గర కూలీగా పనిచేస్తున్నాడు. ఆదివారం పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో సాగర్, లక్ష్మణ కరెంటు స్తంభం పై మరమ్మత్తులు చేస్తుండగా అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ కు గురై సాగర్ మృతి చెందాడు, లక్ష్మణ కు తీవ్ర గాయాలు కావడంతో కడప రిమ్స్ తరలించారు. ఈ విషయమై ఏఈని వివరణ కోరగా రాంగ్ ఫీడర్, పనులు జరుగుతున్న కారణంగా ఈ సంఘటన జరిగిందన్నారు. తదుపరి లింగాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో ఘర్షణ ఒకరికి గాయాలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు వద్దగల వైన్ షాపు దగ్గర ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో మద్యం సేవించిన ఇరువురి వ్యక్తుల మధ్య ఘర్షణ రవి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు. మద్యం మత్తులో మాటమాట పెరిగి బబ్లు తనకు ఇవ్వవలసిన ఆరువేల రూపాయలు ఎప్పుడు ఇస్తావని రవి నీ ప్రశ్నించగా నా దగ్గర ఇప్పుడు లేదు అని చెప్పడంతో మాట మాట పెరిగింది దీనితో కోపద్రికుడైన బబ్లు అక్కడే ఉన్న బీరు బాటిల్తో రవి తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావంతో పడి ఉన్న రవిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కొరకు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అరుణ్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య

01 సోమవారం, ఏప్రిల్ 2024

# మదనపల్లిలో రైతుపై హత్యాయత్నం..

-పట్టా ఒకరిదైతే పాసుబుక్కు మరొకరికిచ్చిన వీఆర్వో..

-భూమికోసం గొడవపడ్డ ఇద్దరు రైతులు

-భూ యజమాని పై డూప్లికేట్ ఆన్ లైన్ లు పొందిన మరో రైతు కొడవలితో నరికి హత్య యత్నం

-బాధిత రైతు నాగరాజ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలింపు

**కొడవలితో రైతు నాగరాజును నరికిన వ్యక్తి గతంలో మదనపల్లి రెడ్డి ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్ద యువకుడి తల నరికి వేరు చేసిన హత్య కేసులో ముద్దాయిగా సమాచారం**

మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్:అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలంలోని పాలెంకొండలో రెవెన్యూ మోసాలకు సామాన్య రైతుల మధ్య విభేదాలు తలెత్తి ఆదివారం ఉదయం గొడవలు చేసుకున్నారు. గొడవలు తారా స్థాయికి చేరడంతో ఓ రైతును మరో రైతు కొడవలితో అందరికీ హత్యా యత్నానికి పాల్పడ్డాడు. బాధితుని వివరాల ప్రకారం.. పాలెం కొండకు చెందిన రైతు బి నాగరాజు(49) కు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి ఊరికి సమీపంలో ఉంది. పక్కనే నాలుగు లైన్ల జాతీయ రహదారి వెళుతూ ఉండడంతో భూములకు అమాంతంగా రేట్లు పెరిగాయి. ఆ భూమిపై కన్నేసిన చిన్నప్ప, మురళి, చిన్నక్కలు నాగరాజా పొలాన్ని ఆక్రమించుకోవడానికి గుట్టుగా భూమిని వారి పేరుతో ఆన్లైన్ చేయించు కున్నారు. అంతటితో ఆగకుండా ట్రాన్సు ర్మర్ ఏర్పాటు చేస్తున్నడంతో నాగరాజ అడ్డు కున్నాడు. ఇద్దరి మధ్య గొడవ జరగడంతో నాగరాజపై చిన్నప్ప మురళి కొడవళ్లతో దాడి చేసి తల, వేళ్ళు తెగ నరికి హత్యాయత్నం కు పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ బాధిత రైతును కుటుంబీకులు స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేశారు.. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా గతంలో మదనపల్లి మండలం బెంగళూరులోనే రెడ్డి ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్ద ఓ యువకుడి ని దారుణంగా హత్య చేసి తల నరికి వేరు చేసిన కేసులో ముద్దాయిగా నరికిన వ్యక్తి ఉన్నట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న సిఐ శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# వైఎస్ఆర్సిపి ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు నాగార్జున్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం ముసలిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధన కిచ్చాయిపల్లి మరియు హరిజనవాడల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి డాక్టర్ మార్కా రెడ్డి డాక్టర్ బాబు. వెంకట్ రెడ్డి. కృష్ణయ్య. రామకృష్ణ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. బయన్న ఎల్లారెడ్డి మునిరెడ్డి సీతారాంరెడ్డి. లక్కినేని ఓబయ్య. గుడిమ సుధాకర్ మాజీ సర్పంచ్ బాలయ్య బాలశౌరి. కృష్ణారెడ్డి. సుబ్బరాయుడు రమణయ్య మరియు వైసీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తులసిరెడ్డి..



పెండ్లిమర్రి,మేజర్ న్యూస్ : మండలంలోని నందిమండలం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆదివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందు ఇచ్చిన వారికి తీసుకున్న వారికి మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్య శర్మ, జానకిరామ్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఫోటో: ఇఫ్తార్ విందును స్వీకరిస్తున్న తులసిరెడ్డి

# 1వ తారీకునే పెన్షన్ లు పంపిణి చేయాలి

## టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

చెన్నూరు, మేజర్‌న్యూస్ :యుద్ధ ప్రాతిపదికిన గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులు ప్రభుత్వ ఉద్యోగులతో 1వ తారీకునే పెన్షన్ లు పంపిణి చేయాలని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు టీడీపీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ పెన్షన్ డబ్బులు తన సొంత కాంట్రాక్టులకు ఇవ్వడం మూలంగా ఖాజానాలో సరిపడ నిధులు కొరత ఏర్పడిందన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ వాలంటీర్ లను ఎలక్షన్ ప్రచారంలో తిరగవద్దు అని చెప్పిన ప్పటికీ వారిని పార్టీ కార్యక్రమంలో వాడుకోవడం మూలంగా వందల మంది పైన సస్పెండ్లు, క్రిమినల్ కేసులు నమోదయ్యాయన్నారు. దీనికి కారణం జగన్ సర్కారన్నారు. ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారని.ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే శక్తి ఆయనకే ఉందన్నారు.జగన్ సర్కార్ అసమర్ధ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు.అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్ తో దూసుకు పోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిందని. జగన్ సర్కార్ రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయన్నారు. యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారని యువత భవిత మన బాబు బాధ్యతేనని తెలిపారు. వాలెంట్రీస్ ను స్కిల్ డెవలప్మెంట్ చేసి నైపుణ్యం కలిగిన వాలంటీర్స్ యాభై వేలు,లక్ష జీతాలు



సంపాదించుకుని విదంగా చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. వాలంటీర్స్ అవక తవకలు చేయరాదని జాగ్రత్తగా ఉంటే వారిని మంచి పనులకు ఉపయోగిస్తామన్నారు.మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు మీ జీవన ప్రయాణం లోను మిమ్మల్ని భద్రంగా క్షేమంగా, సాధికారత వైపు శరవేగంగా నడిపించగలడని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ నాయకులు మంజూరు అహమ్మద్, సుభాన్, ఖాదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె అభివృద్ధి కోసం షాజహాన్ బాషాను గెలిపించుకుందాం

## - టిడిపి,జనసేన నాయకులు పిలుపు



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాను గెలిపించి, అభివృద్ధికి బాటలు వేద్దామని టిడిపి-జనసేన నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం వలసపల్లిలో ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తలు సమావేశానికి షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైసీపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు.అధిక ధరలతో సామాన్యుల నడ్డి విరిచారన్నారు.ఇక మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. నియోజకవర్గంలో అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే షాజహాన్ బాషాను గెలిపించుకుందామన్నారు. గతంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ వైసిపి అవినీతి పాలనలతో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.లంచాలు ఇస్తే తప్ప సామాన్యులకు పని జరిగే పరిస్థితి లేదన్నారు.ముఖ్యంగా రెవెన్యూలో అవినీతి పేరుకుపోయిందని,అధికారుల తీరుతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.నియోజకవర్గ సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని,తనను ఆశీర్వదిస్తే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. మదనపల్లెను అభివృద్ధి చేయడంతోపాటు జిల్లా చేసే బాధ్యతను తీసుకుంటానని స్పష్టం చేశారు.

# మా కుటుంబాన్ని ఆదరించండి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

సుండుపల్లి మేజర్‌న్యూస్: గతంలో నాన్న పాలకొండ రాయుడు ను ఆదరించినట్లే మా కుటుంబాన్ని ఆదరించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మాజీ టీటీడీ బోర్డు మెంబర్ సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తలు నాయకులు తో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించి పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడంతో రాజంపేట అసెంబ్లీకి తన అన్న సు గవాసి సుబ్రహ్మణ్యం పేరు చంద్రబాబు నాయుడు ప్రకటించారని గతంలో తమకున్న ప్రజాభిమానంతోనే టికెట్ కేటాయించారని జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు రాజంపేట ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు కార్యకర్తల సహ కారంతో విజయ దుందుభి మోగిస్తామన్నారు గతంలో మా కుటుంబానికి ఆదరించిన ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని గ్రామాలలో మీరే పర్యటించి మద్దతు తెలిపే విధంగా కోరాలన్నారు ఎన్నికల సమయం తక్కువ ఉందని ఈలోపు ప్రతి గ్రామంలో ఆ నాయకుడే ఆ గ్రామాన్ని చూసుకునే విధంగా ఉండాలన్నారు గ్రామాలలో నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరేవారిని సాదరంగా ఆహ్వానించాలన్నారు అత్యధిక మెజార్టీ సాధించే విధంగా ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలన్నారు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను ముందుంటానని వీరబల్లి సుండుపల్లి లో తాను ఉండి చూసుకుంట నని అన్నారు అనంతరం మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సుగువాసి కుటుంబానికి మండల ప్రజలు రుణపడి ఉన్నారని ఇప్పుడు



రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని కావున ప్రతి ఒక్కరూ తమ సొంత ఎన్నికల లాగా కష్టపడి పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు రాజకుమార్ రాజు సీనియర్ న్యాయవాది ఈశ్వరయ్య చప్పిడి రమేష్ నాయుడు సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు నాయుడు రాయవరం కు చెందిన శంకర వేములయ్య నాగ సుబ్బయ్య దొరస్వామి నాయుడు తెలుగు యువత నాయకులు శివరాం నాయుడు మా లే పాటి సురేష్ నాయుడు సిద్దయ్య మైనార్టీ నాయకులు మేకల మహబూబ్ బాషా చెన్నం శెట్టిపల్లి గ్రామ నాయకుడు వెంకటరమణ సుబ్బా రాము దామోదర్ నాయుడు పలువురు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో శనివారం మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైసీపీ నాయకులు సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు వాటి వల్ల ప్రజలకు జరిగిన మంచి ని వివరిస్తూ వైఎస్ఆర్సీపీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజుల్లా, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, డేనియల్ బాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తొమ్మిది గ్యారంటీలు విజయానికి సోపానాలు

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కాంగ్రెస్ ప్రకటించిన తొమ్మిది గ్యారంటీలు విజయానికి సోపానాలని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 గ్యారంటీ పథకాలతో కర్ణాటక, 6 గ్యారంటీ పథకాలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లే 9 గ్యారంటీ పథకాలతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి కింద ప్రతి పేద కుటుంబానికి చెందిన ఒక మహిళకు ప్రతి నెల రూ. 8.333 చొప్పున ఏడాదికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం. రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ. రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించడం. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా అమలు. ఇళ్లు లేని వారికి రూ.5 లక్షల మేర ఇళ్ల నిర్మాణం. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4 వేలు, వికలాంగులకు నెలకు రూ. 6 వేలు పెన్షన్. ఉపాధి హామీ కింద కనీస కూలి వేతనం రూ. 400. ఖాళీగా ఉన్న 2.25 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ తదితర తొమ్మిది గ్యారంటీ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రూట్ మార్చ్ నిర్వహించిన ఎస్పీ



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదివారం ములకలచెరువు నుండి మదనపల్లెకు రూట్ మార్చ్ ( ఏఎస్ఎల్ ) నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం మదనపల్లిలో సిద్ధం సభకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా చర్యల దృష్ట్యా ఎస్పీ కృష్ణారావు నేతృత్వంలో అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, సీఐలు మధు, సద్గురుడు, శేఖర్, వల్లిబాషా, యువరాజ్ తో పాటు ఎస్ఐలు తిప్పేస్వామి, శివకుమార్, చెన్నకేశవలు, మల్లికార్జున రెడ్డి తదితరులతో రూట్ ఎస్పీ రూట్ మార్చ్‌లో పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్ విజయం తథ్యం

### ఇంటింటి ప్రచారం చేపట్టిన కోనసుబ్బారావు, ముడియం ప్రసాద్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం జాతీయ పార్టీ పిలుపు మేరకు మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాలతో శంఖారావం కార్యక్రమంలో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీ సీనియర్ నాయకులు కోన సుబ్బారావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మరియు బూత్ ఇన్చార్జ్ ముడియం ప్రసాద్ అధ్వర్యంలో 116 బూత్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి వార్డ్ ప్రజలతో మమేకమై బాబు గారి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి మరియు మైదుకూరు నియోజకవర్గానికి అభివృద్ధి చేసిన నేత రాబోవు కాలంలో మైదుకూరుని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పోతురాజు రాము, కోన క్రిష్ణ, ముడియం శ్రీను, పోతురాజు సంజీవ రాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబువి చౌకబారు రాజకీయాలు

### జేసిఎస్ ఇన్‌చార్జ్ పార్నపల్లి కిషోర్



పులివెందుల టౌన్ మేజర్‌న్యూస్: చంద్రబాబు, పవన్, బిజెపితో కలిసి తమ రాజకీయ కుట్రలో భాగంగానే పెన్షన్ పంపిణీ విధుల నుంచి వాలంటీర్లను తొలగింపజేశారని జేసియస్ ఇన్‌చార్జి పార్నపల్లి కిషోర్ ఆదివారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఎప్పటినుంచో జరుగుతున్న ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ పై ఈసీకి ఫిర్యాదు చేయడం తమ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని ఆయన ఏద్దేవా చేశారు, వృద్ధుల వికలాంగుల ఘోష కచ్చితంగా చంద్రబాబు, పవన్‌కు తగులుతుందని ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పాలని తెలిపారు. తమ పార్టీ నేతలతో నిత్యం వాలంటీర్లపై తిడుతూ విమర్శలు గుప్పిస్తూ ఉన్న చంద్రబాబు ఇప్పుడు వృద్ధులు వికలాంగుల పై తన అక్కసు వెళ్లగక్కారు అని జగన్ మోహన్ రెడ్డి సింగిల్ గా వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆయనను ఓడించడానికి చంద్రబాబు, పవన్ బిజెపిలు కలిసి అన్ని రకాల కుట్రలు పన్నుతున్నారని తెలిపారు.

## నవోదయ పరీక్ష ఫలితాలలో మురళి కోచింగ్ సెంటర్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: పరీక్షలు ఏవైనప్పటికీ ఫలితాలు మాత్రం మురళీ కోచింగ్ సెంటర్‌కే సొంతం అనే విధంగా మొన్న విడుదలైన ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలతో పాటు నేడు విడుదలైన జవహర్ నవోదయ పరీక్ష ఫలితాలలో కూడా మురళి సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థులే ప్రభంజనం సృష్టించారు. ఇటీవల విడుదలైన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షా ఫలితాలలో మురళి సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ నుండి 53 మంది విద్యార్థులు 200 మార్కులకు పైగా సాధించి ప్రభంజనం సృష్టించగా అందులో 250 పైగా మార్కులతో 12 మంది విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అలాగే ఆదివారం విడుదలైన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో మురళి నవోదయ అండ్ సైనిక్ కోచింగ్ సెంటర్ నుండి 10 మంది విద్యార్థులు సీట్లు సాధించడం రాష్ట్రంలోనే సంచలనంగా మారింది. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో మురళి కోచింగ్ సెంటర్ నుండి వెంకట లిఖిత్ హిమకేష్,భరత్,చైత్ర శ్రీ,మనోజ్, యశస్వినిశ్రీ, అభిరామ్, లక్ష్మీదీపక్, హేమంత్, దీక్షితలు అర్హత సాధించి ప్రభంజనం సృష్టించారు. అటు ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలతో పాటు ఇటు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో కూడా ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, సహకరించిన తల్లిదండ్రులను మురళి సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ సరితాదేవి అభినందించారు.

## ముస్లింలకు సముచిత స్థానం వైసిపితోనే సాధ్యం

### మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ముస్లింలకు సముచిత స్థానం వైసిపితోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లిం పక్షపాతి అని పేర్కొన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అధినేత ముస్లింలకు దాదాపు 4-5 ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించిందని, అయితే టిడిపి ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్ కూడా కేటాయించక పోవడం సిగ్గుచేటన్నారు. అలాగే 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ 5 ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తూ 7 ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారన్నారు. కానీ టిడిపి కేవలం 2 ఎమ్మెల్యే అభ్యర్థులను మాత్రమే ప్రకటించడం గర్హనీయమన్నారు. దీంతో ఎవరూ, ఏ పార్టీ ముస్లిం పక్షాన నిలబడిందో అర్థమవుతోందన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ హయాంలో ముస్లింలు అభివృద్ధి చెందారని, తన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధించారన్నారు. 4 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా లక్షలాది పేద ముస్లిం కుటుంబాలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ఆ ఘనత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ దక్కిందన్నారు. అలాగే ముస్లిం విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వేంపల్లెలో దాదాపు రూ. 7 కోట్ల నిధులతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత సిఎం జగన్ దేనన్నారు. అలాగే వివిధ కార్పొరేషన్లకు సంబంధించి చైర్మన్, డైరెక్టర్ పదవులు కల్పించారన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి కోసం కృషి చేసిన డాక్టర్ వైఎస్ఆర్, సిఎం వైఎస్ జగన్ ముస్లింల గుండెల్లో చిరస్థాయి స్థానాన్ని పదిలం చేసుకున్నారన్నారు. అయితే చంద్రబాబు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి కాలంలో ముస్లింలకు చేసిందేమి లేదని విమర్శించారు. 2019 ఎన్నికల ముందు ముస్లిం ఆత్మీయ సమావేశం పేరుతో గుంటూరులో జరిగిన సభలో కొందరు ముస్లిం యువకులు ముస్లింలకు ప్రకటించిన హామీలు అమలు చేయాలని నిరసన వ్యక్తం చేస్తే..వారిపై చంద్రబాబు అన్యాయంగా దేశ ద్రోహం కేసులు బనాయించి ఇబ్బందులు గురి చేశారని గుర్తు చేశారు. వైఎస్ఆర్సీపి నవరత్నాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. హామీలను విస్మరించిన చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ముఖ్యంగా ముస్లింలు నమ్మరని ఆయన వివరించారు.

## వరద సమక్షంలో వైసిపి నుండి టీడీపీలోకి చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలోకి గోపవరం పంచాయితీ ద్వారకా నగర్ యానాది కాలనీ వాసులు 100 మంది కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో గోపవరం పంచాయితీ ద్వారకా నగర్, యానాది వాసులు స్థానిక నాయకుడు కుళయప్ప ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువలు వేసి ఆహ్వానించిన అభ్యర్థి వరదరాజులరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణా కార్యదర్శి సియం సురేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్తియార్, నల్లబోతుల నాగరాజు, పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో వరదరాజులరెడ్డి పాలన చూశామని ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగాలన్న శాంతిభద్రతలు ఉండాలన్న వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా ఉండాలని వార్డులో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా మేము పెద్దాయనను గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యానాది కాలనీ ప్రజలు, చౌటపల్లి లక్ష్మీరెడ్డి, పొట్టి లక్ష్మీరెడ్డి, మాజీ కౌన్సిలర్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయండి

## ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి - ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: మదనపల్లిలో ఏప్రిల్ 2 తేదీన టిప్పు సుల్తాన్ మైదానంలో జరగబోయే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటు వంటి మేమంతా సిద్ధం బస్సు యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభలో విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ప్రచారం లో చురుకైన పాత్ర పోషించేలా ఉండాలన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వంలో జిల్లాకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు కోట్లాది రూపాయలు మంజూరు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు, వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం వచ్చాక పేదలు బడుగు బలహీనవర్గాలు ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. ఆయా వర్గాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు నగదు బదిలీ ద్వారా పేద వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకువచ్చిన విధానం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పేద బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం పదవుల కేటాయింపు ద్వారా సామాజిక సాధికారతతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రికార్డు సాధించిందన్నారు. కొన్ని రోజుల్లో జరగబోయే ఎన్నికల యుద్ధానికి వైఎస్ఆర్సిపి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహదేవ రెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, ఓజీ శ్రీనివాసులురెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులు రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ,ముజీబ్, జడ్పీటీసీ రత్నమ్మ, ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ, జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సర్పంచ్ శివయ్య, ఉపసర్పంచ్ శివ సాయి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, రైల్వే బోర్డు మెంబర్ భరత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కొరెడ్డి సిద్దయ్య, విజయ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు నాగమణెమ్మ, ఎంపీటీసీ, నాగరాజా, పుష్పలత, అరుణమ్మ, శారదమ్మా, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# చంద్రబాబు రోడ్ షో అట్టర్ ప్లాప్..

## ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శనివారం ప్రొద్దుటూరులో జరిగిన చంద్ర బాబు నాయుడు రోడ్డు షో అత్యంత పేలవంగా జరిగిందని నియో జక వర్గ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ప్రొద్దుటూరు నియోజక వర్గం ఏర్పడి నప్పటి నుండి ఇంత పేలవమైన సభ గాని, రోడ్ షో గాని చూడలేదన్నారు. నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు డబ్బులు ఇచ్చి జనాలను తరలించినా జనాలు లేక సభ వెల వెల పోయిందన్నారు. చంద్ర బాబు నాయుడు మాట్లాడేటప్పుడే జనాలు వెళ్లిపోయారని, కనీసం 4000 మంది కూడా హాజరు కాకపోవడంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ పరిస్థితి ఎలా ఉందో రాష్ట్రానికి అంతా తెలిసిందన్నారు. చంద్ర బాబు నాయుడు తాను అధికారంలో ఉన్న 2014- 19 మధ్యకాలంలో ప్రొద్దు టూరు నియోజకవర్గానికి ఏం చేశాడో చెప్పి ప్రజలను ఓట్లు అడిగి ఉంటే బాగుండేది అన్నారు. ఆయన ప్రసంగం అంతా కేవలం తనను విమర్శించ డానికి సరిపోయిందన్నారు. వారు విమర్శించినట్లు తాను ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు ప్రొద్దుటూరు ప్రజలు నమ్మితే తనుకు ఓటు వేయరని,అయితే ఆ పరిస్థితుల్లో తాను కానీ పొద్దుటూరు ప్రజలు కానీ లేరన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరదరాజుల రెడ్డికి వయసు మీద పడడంతో జ్ఞాపకశక్తి లోపించిందని ఆయన చెప్పినట్లు కుందు పెన్నా వర్ధకాలువ చంద్రబాబు హాయంలో రాలేదని అంతకుముందు రాజశేఖర్ రెడ్డి హాయంలో ప్రొద్దుటూరు కి కుందు పెన్నా వరద కాలువ ఆమోదము లభించిందన్నారు. కుందుపెన్నా వర్ధకాలువకు సంబంధించిన కాంట్రాక్టు కూడా వరదరాజుల రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకి లభించిందని వారి అసమర్థత కారణంగానే ఆ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోయింది అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని వారు అభివృద్ధి,సంక్షేమానికే ఓటు వేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం లో పోరెడ్డి నరసింహా రెడ్డి, నాగేంద్ర రెడ్డి, కాకర్ల నాగేషా రెడ్డి, వరికూటి ఓబుల్ రెడ్డి మర్తల ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ మేమంతా సిద్ధం సభకు ఏర్పాట్లు

## సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి పెద్దిరెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏప్రిల్ 2వ తేదీ అనగా (మంగళవారం) అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానంలో నిర్వహించ తలపెట్టిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సభా ప్రాంగ ణాన్ని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మదనపల్లి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బస్సు యాత్ర ద్వారా మేమంతా సిద్ధం సభల్లో పాల్గొంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైకాపా శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారన్నారు. ఇందులో భాగంగా 1వ తేదీ సత్య సాయి జిల్లా కదిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొని, అనంతరం అదే రాత్రి తనకల్లులో బస్సు చేస్తారన్నారు. రెండవ తేదీ మదనపల్లి పట్టణంలో జరిగే మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ బస్సు యాత్ర త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైసిపి విజయానికి దోహదపడుతుందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల సంతోషంగా జీవిస్తున్నారని,మరోసారి వైఎస్సార్సీపీకి అఖండ విజయాన్ని కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సభకు ఏర్పాట్లు చాలా అద్భుతంగా చేశారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి, వైస్ ఛైర్మన్లు జింక వెంకటా చలపతి, నూర్ అజాం, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,జయదేవ్ రెడ్డి, ముబషీర్ అహ్మద్, కొత్తఇండ్లు ఇర్ఫాన్ మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మృతి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలో కానిస్టేబుల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. గత కొద్ది నెలల క్రితం పులివెందుల లోని జెండా మాను వీధిలో తన భార్యను హత్య చేసిన కేసులో అనుమానితుడిగా కానిస్టేబుల్ ఉన్నాడు. అయితే ఇవాళ ప్రొద్దుటూరులో కానిస్టేబుల్ మృతి చెందడంతో స్థానికుల సమాచారం ద్వారా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# ఇఫ్తార్ విందు ఇచ్చిన టిడిపి అభ్యర్థి : మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: ఆదివారం రోజు సాయంత్రం రాయచోటి గఫార్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో కఠినంగా ఉపవాస దీక్షలు పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే దాని ముఖ్య ఉద్దేశ్యమన్నారు.. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులు అందరూ ఆనందంగా ఉండాలని అందుకు అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడునికోరుకున్నట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారం లేకొస్తే ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి గారి కుమారుడు రాహుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,బెపరి జాఫర్ అలీ ఖాన్,గోల్డ్, ఎస్కే హెచ్ ఖాదర్ హుస్సేన్, గోల్డ్ మాక్దూమ్ అల్లాబకాష్,అబ్దుల్ ఖదీర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నూర్ అన్వార్ బాషా, అబ్దుల్ నజీర్,శెశి జాబీర్, మహబూబ్ బాషా, అంజద్ భాష, ఖాదర్ బాషా, ఇస్మాయిల్, సంజీవరెడ్డి, రమణారెడ్డి, జూల్ఫేఖీర్, అత్తఉల్లా, ప్రముఖ సంఘ సేవకుడు మొయినుద్దీన్,ఐడీపీ జనరల్ సెక్రటరీ అత్తర్ జావీద్, జావీద్,చాలాక్ ఖాదరుమోద్దీన్,తెలుగు యువత పార్లమెంట్ జనరల్ సెక్రటరీ మొయినుద్దీన్,ఫాజిల్, సయీద్ఇర్ఫాన్, హాబిబుల్లా, అత్తర్ తబ్రెష్, రహమాతుల్లా, బీ ఎం కె రషీద్,తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు ఇనామ్, గఫారియా ఫంక్షన్ హాల్ రాజు,మిరిచ్చి నిసార్, ఎజాజ్, మాజీ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మరియు మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 20కుటుంబాలు టీడీపీ లోకి చేరిక

ఖాజీపేట, మేజర్‌న్యూస్:ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ రహ్మత్ ఖాన్ పల్లె నందు ఇరగం రెడ్డి ప్రసాద్ రెడ్డి, మిట్టా పెద్ద బ్రహ్మ రెడ్డి, చెన్నారెడ్డి, నడిపి బ్రహ్మ రెడ్డి, మరియు అనుల గుత్తి వెంకట సుబ్బయ్య తధితర 20 కుటుంబాల వారు ఆదివారం మైదుకూరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ కు ఘన స్వాగతం పలికి ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నా గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం. నా గెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడు మర్చిపోను అని మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఇరగం రెడ్డి గోవింద్ రెడ్డి, గంగవరం ఆదినారాయణ రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జ్ మల్హోత్రా, మాచనురు సుబ్బరాయుడు, శెట్టిపల్లి సిద్ధారెడ్డి, రెడ్యం రవీంద్రారెడ్డి ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, కమలాపురం ఫరూక్ అహ్మద్, జండాల మాభాష, ఐ టి డి పి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు నంద్యాల సుబ్బయ్య, వీరయ్య, గోవింద్ సుబ్బయ్య, దాసరి శ్రీనివాసులు, ఇరగమ్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, మామిళ్ళ కృష్ణారెడ్డి కమలాపురం గౌస్ తదితర నేతలు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ సదస్సులో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

### బెస్ట్ పెరఫార్మెర్ అవార్డు కైవసం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో గల పనిమలర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ కనపరిచి బెస్ట్ పెరఫార్మెర్ బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగములో చివరి సంవత్సరము చదువుతున్న మోహన్,నితిన్,శ్యాం ప్రసాద్,దీక్షిత మరియు సింధులు తమ పరిశోధన పత్ర పరిశోధనను వివరించినందుకుగాను బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డును అందుకున్నట్లు ఆయన అన్నారు.గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ కల్పన తదితరులు అభినందనలు తెలిపారు.

## రిమ్స్ హాస్పిటల్ అన్నదానం



కడప రిమ్స్ మేజర్ న్యూస్: బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో (గుడ్ ఫ్రైడే) గత శుభ శుక్రవారం ఉపవాసం ఉన్న భక్తులకు కడప నగరం టౌన్ చర్చిలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఇందులో సుమారు 965 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. మిగిలిన మజ్జిగను రిమ్స్ హాస్పిటల్‌లో పేషంట్ సహాయకులకు కూడా అందచేశారు. రిమ్స్ హాస్పిటల్ నందు ఆదివారం ఎవరూ భోజనం పెట్టరు కాబట్టి తాము అందరికీ ఆహారం అందచేశామని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం భోజనం డబ్బులతో కొనలేని పరిస్థితిలో ఉన్న పేదరిక రోగి సహాయకులు హాస్పిటల్‌లో ఉంటారు కాబట్టి ఆకలితో ఉన్న వారికి బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ విజయబాబుచే అన్నం, సాంబారు పెరుగు అన్నం సుమారు 364 మందికి అంద చేశారు. ఓల్డ్ రిమ్స్‌లోని ఆదరణ షెల్టర్‌లో ఈ భోజనం తయారు చేయించి, పేద రోగి సహాయకులకు అన్నదానం చేశారు. బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ సి.హెచ్. విజయ బాబు తెలిపారు. ఆదివారం భోజనం పెట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయిని మంజుల వాణి, లైబ్రరీ సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, ఆదరణ షెల్టర్ మేనేజర్ అనూష, మౌల, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ మాక్ టెస్ట్ నిర్వహణ

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణంలోని నందిని క్లాత్ మార్కెట్‌లో జనవిజ్ఞాన వేదిక, శంకర్ ఐఏఎస్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ అభ్యర్థులకు ఆదివారం ఉచిత మాక్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బెంగుళూరుకు చెందిన న్యాయవాది భవ్య గారిచే ప్రశ్న పత్రం ఆవిష్కరించడం జరిగినది. హాజరైన అభ్యర్థులకు మాక్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. నిర్వాహకులు రవిశంకర్,కిరణ్ మాట్లాడుతూ జూన్ 16 న జరిగే యూపీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు మాక్‌టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మొత్తం 6 టెస్ట్‌లు నిర్వహిస్తామని, మాక్ టెస్ట్‌లలో పాల్గొను అభ్యర్థులు నెంబర్ 8897005152కు ఫోన్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సునీత, నాయకులు హేమలత, ఉషారాణి,రాజశేఖర్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## సేవా రత్నం రాజా శరత్‌బాబు ఘన నివాళి



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాజా శరత్ బాబు అకాల మరణం రాజంపేట వాసులకు తీరనిలోటని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక జవుళీ బజారులోని సరస్వతీ విద్యా మందిరంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజా శరత్ బాబు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వివిధ సంస్థల ద్వారా పట్టణంలోని వేలాది మందికి తన సేవలనందించిన సేవారత్నం రాజా శరత్ బాబు అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పోకల ప్రభాకర్, సంస్థ అధ్యక్షులు లయన్ అబ్దుల్లా, కార్యదర్శి కె. సురేష్ కుమార్, కోశాధికారి యూపీ రాయుడు, ప్రతినిధులు శివరాజు, నందకిషోర్, వేణుగోపాల్ నాయుడు, గంగనపల్లి వెంకటరమణ, అరవ రమణయ్య, హెల్పింగ్ హాండ్స్ అధినేత పలుకూరి వెంకటరమణ, సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు వెంటనే పంపిణీ చేయాలి

### టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి



మైదుకూరు మేజర్‌న్యూస్ : పింఛన్లకు డబ్బులు లేక తెలుగుదేశం పార్టీ మీద సొల్లు కబుర్లు మానుకొని వెంటనే పింఛన్లు పంచాలి టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మం డలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఒకటవ తేదీన పంచే పింఛన్లకు డబ్బులు లేక తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ కమిషనర్లకు వాలంటీర్ల మీద ఫిర్యాదు చేయడం వల్లనే పింఛన్ ఒకటవ తేదీ డబ్బులు పంచ లేక పోతున్నామని తప్పుడు ఆరోపణలు మానుకోని రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రాలేదని తెలిసి ప్రభుత్వం వద్ద ఉన్న వేల కోట్ల డబ్బు అంతా సొంత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ఖజానా ఖాళీ చేశారన్నారు. అలాగే ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి వాలంటీర్లను పక్కనపెట్టిన విషయము ప్రజలందరికీ తెలుసునని, ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉంది. ఒక టవ తేదీన పింఛన్ పంచాలని ఉద్దేశం ఉంటే సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగస్తుల ద్వారా ఒకటవ తేదీ పింఛన్లు, పంచవచ్చునన్నారు. కానీ మీరు తెలుగుదేశం పార్టీ మీద తప్పుడు ఆరోపణలు మానుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.

## గ్లోబల్ ఐకానిక్ అవార్డు ను అందుకున్న డాక్టర్ యోగేష్ బాబు తుంగా



పీలేరు, మేజర్‌న్యూస్ : పీలేరు పట్టణానికి చెందిన డాక్టర్. యోగేష్ బాబు తుంగకు యాడొక్సియా, స్టెల్లార్ ఫిలిమ్స్, ముంబై వారు"గ్లోబల్ ఐకానిక్" అవార్డు ను ప్రధానం చేశారు. ఈ అవార్డు డాక్టర్ యోగేష్ బాబు తుంగ అకాడమిక్ మరియు మానేజ్మెంట్ విభాగానికిగాను ఫైన్ ఆర్ట్స్, మీడియా, రీసెర్చ్, కమ్యూనికేషన్ రంగాలలో ఆయన అధించిన కృషిని గుర్తించి ఈ అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును మార్చి 30వ తేదీ యుడోక్సియా కామ్ 4 -2024 అంతర్జాతీయ కాన్ఫరెన్స్ (హైబ్రీడ్ మోడ్)లో డాక్టర్ యోగేష్ కు ప్రధానం చేయడం జరిగింది.డాక్టర్ యోగేష్ బాబు తుంగ ప్రస్తుతం యుడొక్సియా రీసెర్చ్ యూనివర్సిటీ లో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ చేస్తున్నారు. గతంలో కూడా ఆయన ఫైన్ ఆర్ట్స్, మీడియా, రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ రంగాలలో చేసిన సేవలకు గాను పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, బంధువులు, శ్రేయోభిలాషులు డాక్టర్ యోగేష్ బాబు తుంగాను అభినందించారు. వీరి తండ్రి రాధాకృష్ణయ్య తుంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్‌గా పనిచేసే ఎంతోమంది విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దారు.

# జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులో ముమ్మర తనిఖీలు



చిట్వేలి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం మోడల్ కోడ్ కండక్టింగ్ ఆఫీసర్ రంగారావు, ఫ్లేయింగ్ స్కోడ్ మోహన్‌లు ప్రత్యేక నిఘా ఉంచి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఎవరు కూడా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకూడదని ఒక జిల్లా నుండి లేదా మరో జిల్లాకి వెళ్లేటప్పుడు ఎవరి దగ్గర కూడా 50 వేల రూపాయలకు మించి డబ్బు ఉంచుకోకూడదని అలా ఉంచుకున్న పరిస్థితులలో కచ్చితంగా సంబంధిత డబ్బుకు ప్రూఫ్ చూపియాలని అలా చూపించలేనప్పుడు కచ్చితంగా సీజ్ చేసే ప్రభుత్వానికి అప్పగిస్తామని వారు హెచ్చరించారు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయడమే తమ ధర్మం అని స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు తామ చేయవలసింది అంతా చేస్తామని తెలిపారు. ప్రజలు, నాయకులు తమకు సాధారణ ఎన్నికల విషయంలో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. మండలంలో నిఘా ఉంచామని ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే కంట్రోలింగ్ చేయడమే తమ ధర్మం అని ప్రభుత్వం అక్రమార్కుల దారుల పైన కఠినంగా వ్యవహరిస్తుందని ఎవరిని ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించడం జరిగింది. ప్రతి అభ్యర్థి స్వేచ్ఛగా నిర్భయంగా ప్రచారం చేసుకోవచ్చు ప్రతి ఓటరు తినకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయవచ్చునని దీనిపై ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఎన్నికల నిబంధనలు వ్యతిరేకంగా ప్రవర్తించకుండా కఠినంగా వ్యవహరిస్తామని పత్రికా లేకరుల సమావేశంలో మండలకోడ్ ఆఫ్ కండక్టింగ్ ఆఫీసర్, ఫ్లేయింగ్ స్కోడ్ మోహన్ తెలిపారు.

## టిప్పర్ డ్రైవర్ పై బాబు వ్యాఖ్యలు తగదు

### వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కన్వీనర్ ఆంజనేయులు




వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులును చులకనగా చేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు తగదని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కన్వీనర్ ముత్యాల ఆంజనేయులు అన్నారు. ఆదివారం వేంపల్లెలోని వైఎస్ఆర్ సూమో స్టాండ్ వద్ద తోటి డ్రైవర్లతో కలిసి నల్లబ్యాడ్జీ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుపై ఇప్పటికే వివిధ రకాల ఏ1 కేసులు ఉన్నాయని, డ్రైవర్లను కించపరిచే విధంగా తను వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం వైఎస్ జగన్ ప్రకటించి, తన గొప్ప మనసును చాటుకున్నారన్నారు. అయితే డ్రైవర్లు ఎమ్మెల్యేలుగా పనికి రారా! అంటూ చంద్రబాబును ప్రశ్నించారు. టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులు ఏంఏ, బీఇడి చదివారని, అప్పట్లో ఉద్యోగం రాక కుటుంబ పోషణ కోసం టిప్పర్ డ్రైవర్ వృత్తిని ఎంచుకున్నట్లు చెప్పారు. కుటుంబ జీవనానికి డ్రైవర్ వృత్తి చేయడం తప్పేమంటూ, చంద్రబాబు లాగా కోట్లు సంపాదించే ధనికులనే చట్టసభల్లోకి పంపలా అని నిలదీశారు. పేదలు, దళితులను చంద్రబాబు చులకన భావంతో చూస్తూ కుల దురహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీలను అన్ని రంగాల్లో రాణించేలా సిఎం వైఎస్ జగన్ ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే దాన్ని ఓర్చుకోలేక చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సుమో స్టాండ్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు, ఉపాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి, సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాధవ, వెంకట సుబ్బయ్య, అల్లు, చంద్ర, మౌలాలి, దర్బార్, గౌస్, రఫీ తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

## మానవత భవనానికి స్వచ్ఛంద విరాళం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన భవన నిర్మాణానికి రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కవి వరప్రసాద్ స్వచ్ఛందంగా విరాళం ప్రకటించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జరిగిన మాసాంతర సమావేశంలో ఆయన విరాళం చెక్కును అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మానవత ఆధ్వర్యంలో జరిగే వివిధ సేవా కార్యక్రమాలు హర్షణీయమని కొనియాడారు. ప్రస్తుతం సమాజంలో ఎంతో మంది అనాథలు, అభాగ్యులు నిస్సహాయ స్థితిలో ఉన్నారని వారికి మేము సైతం అంటూ అండగా నిలిచి తోడ్పాటు అందించడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో ఏవైనా సహాయ సహకారాలు కావాలన్నా తను సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే మానవత ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి, సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు చల్లా బాలాజీలు కవి వరప్రసాద్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత ఉపాధ్యక్షుడు కావలి ముత్యాలయ్య, డైరెక్టర్లు రంగారెడ్డి, డాక్టర్ రాజారాం, కోశాధికారి శ్రావణ్, సభ్యులు శ్రీకళ, అనిల్ కుమార్ రెడ్డి, గోవర్ధన్, డాక్టర్ అరుణ్, గోపి, చందు, మణి, వినయ్, ప్రసన్న, ప్రదీప్, రాహుల్, చెండ్రాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : మండలంలో పట్టణంలోని లూథరన్ చర్చి, రెడ్డివారిపల్లిలోని చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరై చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని తెలియజేసారు. ఆయన తన రక్తములతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారన్నారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసము కలిగిన వారికిఆయన అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రభువు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,సర్పంచ్ శివయ్య, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు తుమ్మల సురేష్,మండల జెసిఎస్ కన్వీనర్ పల్లం రమేష్ ఎంపీటీసీ రౌఫ్, కరీముల్లా, నాగరాజా, అంజి,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..

## కీస్తు పునరుద్దాన ఆరాధనలు

బద్వేలు మేజర్‌న్యూస్: స్థానిక సిఎస్ఐ సెయింట్ పాల్ పట్టణ ఆలయంలో ఘనముగా క్రీస్తు ప్రభువు పునరుద్దానుడై సజీవునిగా తిరిగి లేచేనని క్రీస్తు పునరుత్థానమును జ్ఞాపకం చేసుకుంటూ "ఈస్టర్" పునరుద్ధానం పండుగను ఘనముగా స్థానిక క్రైస్తవ సంఘస్తులు, పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలు సి.ఎస్.ఐ పరిశుద్ధ పట్టణ దేవాలయంలో సంతోషముగా జరుపుకొన్నారు. స్థానిక డీనరీ చైర్మన్ రెవరెండ్ ఎం ఎఫ్.ఎస్.ఆనంద కుమార్ గురువుల వారు క్రీస్తు పునరుద్ధాన సత్యాలను క్రీస్తు ప్రభువు సజీవుడుగా సమాధిని గెలిచి లేచేనని బైబిల్ లోని సత్యాల ద్వారా వివరించిరి స్థానిక ప్రెస్బిటర్ రెవరెండ్. జి.డబ్ల్యూ.స్వరాజ్ జీవన్ బాబు ఆరాధన క్రమమును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆరాధనలో ఆలయ పరిపాలన విభాగపు సెక్రటరీ జీ.కే.ఏ. ఎడ్వర్డ్, ట్రెజరర్ ఎం.సునీల్ కుమార్, యూత్ కౌన్సిల్ మెంబర్ జ్యోతి, ప్రేమ్ స్వరాజ్ సిరంగి దేవానందం,సుజాత,స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ సరళ, సలోమి, ఆనంద్, సెక్రటరీ జి.ఆర్.జానకమ్మ, కోయిర్ బృందం, క్రైస్తవ పెద్దలు విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు, ఆరాధన అనంతరం సంఘమంతటికి పెట్టు ప్రకాశం కుటుంబం అల్పాహారం ఏర్పాటు చేయడమైనది

## ప్రశ్నించే గొంతు ఉండాలంటే ఎదిరించే శక్తి ఉండాలి : పనతల సురేష్



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీలో రైల్వే కోడూరు అభ్యర్థి ప్రశ్నించే గొంతుక బిజెపి కి ఇవ్వాలని రాష్ట్ర బిజెపి నాయకులు పణతల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగంపేట ప్రముఖ పారిశ్రామికవేత్త పులపుత్తూరు రామసుబ్బారెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన బిజెపిలోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని నాయకులు అభినందించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు ఎమ్మెల్యే నాలుగు సార్లు గెలిచి అభివృద్ధిని మరిచాడని సొంత ఆస్తులను విపరీతంగా పెంచుకున్నాడని ఈదప తప్పక ఇంటిలోనే ఉంటాడని వారు జోస్యం పలికారు, సొంతూరు బ్రిడ్జిని వేసుకోలేకపోయినా దీనస్థితిలో ఎమ్మెల్యే ఉన్నాడని వారు విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో పూర్తిస్థాయిలో బిజెపికి ఒక అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని వారు పేర్కొన్నారు, నియోజకవర్గంలో ఇసుక, స్మగ్లింగు తదితర అక్రమ వ్యాపారాలు పూర్తిస్థాయిలో పెరిగిపోయినాయని బిజెపికి ఛాన్స్ ఇస్తే ఎండగడతామని అసెంబ్లీ ఇన్‌చార్జి గడ్డం చంగల్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాశ్ వర్మ, తోటశ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ అరెస్టు అక్రమం

### ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా




వేంపల్లె మేజర్‌న్యూస్: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అక్రమమని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో కేజ్రీవాల్ అరెస్టుపై నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి కుట్రపూరితంగా ఈడీ, సిబిఐ లను ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోందన్నారు. ఎన్నికల సమయాన తమ పార్టీని దెబ్బ తీసేందుకు అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించారని ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్టును చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. కేజ్రీవాల్ పై ఎలాంటి ఆరోపణలు రుజువు కానప్పటికి సమగ్ర విచారణ లేకుండా అరెస్టు చేయడం దారుణమన్నారు. వరసగా మూడు సార్లు విజయ కేతనం ఎగరవేసిన ఆమ్ ఆద్మీ పార్టీపై కక్ష్య సాధింపు చర్యలకు బిజెపి పాల్పడుతుందని విమర్శించారు. ఆప్ నాయకులను బెదిరింపులకు గురి చేయడంతో పాటు విపక్షాల అడ్డు తొలగించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి ప్రభుత్వం ఉపయోగించుకుంటోదని ఆయన మండిపడ్డారు. కేజ్రీవాల్ అక్రమ అరెస్టుతో బిజెపి పతనం కాక తప్పదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడుకొనేందుకు సమయం ఆసన్నమైందని, ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కన్వీనర్ దాదాపీర్, పీరుబాషా, షఫీ, అహ్మద్, ఖదీర్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల గుర్రప్ప స్వామి విగ్రహం ఊరేగింపు



వాల్మీకిపురం,మేజర్‌న్యూస్: చిన్నగొట్టిగల్లు లంకిపల్లి వారి పల్లిలో వెలిసి ఉన్న శ్రీ బాల గురప్ప స్వామి వారిని ఆదివారం సాయంత్రం 7:30 గంటలకు మంచూరు గ్రామం పెరుమల్లయ్య గారి పల్లిలో ఘనంగా ఊరేగింపు జరిగింది.ఈ సందర్భంగా సాయంత్రం పెరుమల్లయ్య గారి పల్లి గ్రామస్తులు ఉమ్మడిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ ప్రజలు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఇలవేల్పు ఆరాధ్య దైవమైన బాల గురప్ప స్వామి రాకతో గ్రామంలోని ప్రజలు భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు లో పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల డిమాండ్లు నెరవేర్చాలి



రాజంపేట, మేజర్‌న్యూస్ : విభిన్న ప్రతిభావంతుల డిమాండ్లను నెరవేర్చే వారికే మద్దతిస్తామని విభిన్న ప్రతిభావంతులు తేల్చి చెప్పారు.రాజంపేట లోని న్యూ ఆంధ్ర కల్యాణ మండపం లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు . ఈ సమావేశానికి రాజంపేట అధ్యక్షుడు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశం రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ లోని వివిధ అసెంబ్లీ సెగ్మెంట్ విభిన్న ప్రతిభావంతుల నాయకులు పాల్గొనడం జరిగింది.రాజంపేట విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతిభావంతులకు ఏ ప్రభుత్వంలో కూడా సరైన న్యాయం జరగడం లేదు అదేవిధంగా వికలాంగులకు రాజకీయ శూన్యత ఏర్పడిందని ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులు పెద్దగా ఉంటాడు. ఈ సమాజంలో అందరికంటే వెనుకబడిన సమాజం వికలాంగుల సమాజం. వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలి, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలి. అంత్యోదయ స్కీం ద్వారా రేషన్ కార్డులు అందించాలి. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి అందించాలి .అదేవిధంగా 2016 చట్టం ప్రకారం వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి అని ఈ ఆత్మీయ సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది. పిడబ్ల్యూ డి ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు మురళి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఎవరైతే వికలాంగులకు సరైన మ్యానిఫెస్టో అవకాశాలు కల్పిస్తారో వారికి అండగా ఉంటారని అదేవిధంగా రాజకీయ పార్టీలు కూడా మాకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ సమావేశంలో పుల్లంపేట అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా వికలాంగులను చూస్తుందే గాని వికలాంగుల సమస్యలు మాత్రం పట్టవు కావున ఏ ప్రభుత్వం అయినా వికలాంగుల సమస్యలు ఎవరు పట్టించుకుంటారో వారికి అండదండలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుణశేఖర్ మాట్లాడుతూ వికలాంగులకు విద్యా అవకాశాలు కల్పించాలని అదేవిధంగా 2016 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రెసిడెన్సియల్ పాఠశాలలు వికలాంగులకు హెూమ్లు వికలాంగులు కార్పొరేషన్ ద్వారా లోన్లు బడ్జెట్లలో రిజర్వేషన్ ప్రకారం 5(ఐదు) శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు శివకోటి మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ వికలాంగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని సరైన బడ్జెట్ కల్పించాలని ప్రోత్సాహకాలు అందించాలని సాధారణ క్రీడాకారులకు అందించే రిజర్వేషన్ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రాజంపేట ఉపాధ్యక్షుడు ఖాదర్ భాష, సభ్యులు రెహమాన్ ,ప్రసాద్, పెనగలూరు అధ్యక్షుడు తిరుపాల్, ఒంటిమిట్ట అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య,,గౌరవాధ్యక్షులు తిరుమల్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## సజీవుడు,నమ్మదగిన దేవుడు యేసు క్రీస్తు

### పాస్టర్ పి మహేష్ ఆద్వర్యంలో అన్నదానం



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీ లో న్యూ నేటివ్ కృపా ప్రార్థన మందిరంలో పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలు ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు పి.మహేష్ మాట్లాడుతూ సమాధిని గెలిచిన సత్యవంతుడు యేసు క్రీస్తు అని ఆయన సర్వ మానవాళి పాపముల నుండి విముక్తి చేయడానికి క్రీస్తు సిలువలో చనిపోయి సమాధి చేయబడి మూడవ దినం ఆదివారం తిరిగి లేచాడని, ఆయన మరణంలో కూడా విజేయుడని, మరణాన్ని జయించిన మహనీయుడని, సత్యాన్ని చంపిన తిరిగి బ్రతుకుందని దీనికి నిదర్శనమే క్రీస్తు పునరుద్ధానమని, ముఖ్యంగా యువతి, యువకులు చెడు వ్యసనాలకు దూరమై ఆధ్యాత్మిక చైతన్య వంతులు కావాలని, దైవం చూపిన మార్గంలో నడిచిన వారికే పరలోకం లభిస్తుందని బోధించారు. అనంతరం చర్చిలో ప్రజల క్షేమం కొరకు, అధికారుల కొరకు, రాజుల కొరకు ప్రత్యేక ప్రార్థనలుచేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు పి.రవితేజ, సుధాకర్, ఎ.రవి, ఎ.అగస్టిన్, శాంతిరాజు, నరసయ్య, వానలయ్య, సరళ, అశోక్, అంజలి, రోజా, లీలావతి, నగర నలుమూలల నుంచి అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

## అనధికార గుడారాల ఏర్పాటు - వేల రూపాయలు దోచుకుంటున్న మాఫియా

## - కన్నెత్తి చూడని ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ





సిద్దవటం, మేజర్‌న్యూస్ :సిద్దవటం మండలం దేగనివారిపల్లి టక్కోలి పెన్నా నదిలో రాత్రి పగలు తేడా లేకుండ ఇసుక అక్రమ రవాణా యధేచ్చగా చేస్తూ రూ. లక్షలు సంపాదిస్తున్నారు. వేలాపాలా లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక రవాణా దెబ్బకు సమీపంలో ఉండే ప్రజలు కూడా హడలిపోతున్నారు. రైతులు బోర్లు వద్ద ఇసుక గోతులు తీయడంతో భూగర్భ జలాలు అంతరించిపోయి రైతు పొలాలకు నీరు లేకుండా పోతుందని రైతులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. పెన్నా నదిలో పల్లె ప్రాంతాలకు నడుచుకుంటూ తమ గ్రామాలకు వెళ్తున్న ప్రజలకు ఇసుక గోతులు వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక మాఫియా విచ్చల విడిగా చెలరేగిపోతూ, అక్రమంగా సొమ్ము చేసుకుంటూ విచ్చలవిడిగా పెన్నా నది ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టే ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు జాడ కనపడడం లేదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా డాన్ అరికట్టే అధికారులు లేరా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాత్రి వేళలో అక్కడే గుడారాలు ఏర్పా టు చేసు కొని అధికారులు ఎవరైనా వస్తే సమాచారాన్ని సేకరించడానికి ఇసుక మాఫి యా అక్రమ దారులు ద్విచక్ర వాహనాల్లో తిరుగుతూ అధికారులు జాడ పసిగ డుతూ కాపు కాస్తున్నారని, అధికారులు ఇసుక మాఫియా అరికట్టాలని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మేము వైసీపీలోనే కొనసాగుతాము



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ శివ చంద్రారెడ్డి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినప్పటికీ తాము మాత్రం వైసీపీలోనే కొనసాగుతామని మత్స్యకాలని, టీచర్స్ కాలనీ యువకులైన షాలీం పీరా, జొన్నవరపు ప్రసాద్ రెడ్డి,చాంద్ బాషా తెలిపారు. కొత్తపల్లి పంచాయతీలోని కానపల్లిలో వారు మాట్లాడుతూ ఇటీవల కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కొడుకు హర్షవర్ధన్ రెడ్డి పోటీ చేసిన మచ్చ కాలనీ వార్డు నెంబర్ ఎన్నికల్లో వారికి తాము ఏజెంటుగా కూర్చొని మద్దతు పలికామని,కానీ శివచంద్రారెడ్డి పార్టీ మారి టిడిపిలో చేరారని తాము మాత్రం వైసిపి అభిమానులం అని తప్పకుండా వైసీపీలోనే కొనసాగుతామని, రాబో ఎన్నికల్లో వైసిపి పార్టీకి మద్దతు పలుకుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదండు మారెమ్మ జాతర

## - అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



కురబలకోట, మేజర్ న్యూస్ : కురబలకోట మండలం, ముదివేడు నందు వెలసిన శ్రీదండు మారెమ్మ తిరుణాల శని, ఆదివారాల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీదండు మారెమ్మ జాతర జిల్లావ్యాప్తంగా ప్రత్యేకతను సంతరించు కుందన్నారు. మహిమ గల తల్లిగా,కోర్కెలు తీర్చే కల్పవల్లిగా దండు మారెమ్మ ప్రసిద్ధిగాంచిందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. దండు మారెమ్మ జాతరకు ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశారని కితాబునిచ్చారు. ఎమ్మెల్యేతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకున్నారు.

# బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు కృషి చేస్తా

## రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటిటౌన్ మెజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ, జనసేన, ఎన్డిఎ కూటమితోనే బిసిల అభ్యున్నతి సాధ్యమవుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డిఅన్నారు. మాధవరంలో జయహో బిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రాంప్రసాద్ రెడ్డికి గ్రామ బిసిలు పూలదండలు కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బిసిల ప్రభుత్వం అని బిసి ల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసి ల రిజర్వేషన్ శాతాన్ని నితగ్గించి వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డం పడ్డ ప్రభుత్వం వైసిపి అని గుర్తుచేశారు. గత తెలుగుదేశం పార్టీ బిసి లకు, వారి రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక భూమిక పోషించిదన్న ఆయన బిసి ల ఆత్మగౌరవాన్ని ఎక్కడా తగ్గనివ్వం అని ఎప్పటికి వారి వెంట నిలిచి అన్నివిధాలా వారి ఎదుగుదలకు కృషిచేస్తానన్నారు. మాధవరం గ్రామంలో వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బిసి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయని పార్టీ అధికారంలోకి రాగానే ఇక్కడి వారందరికీ వెలుగుల్లో ప్రాజెక్టు నుండి సాగునీరు, త్రాగునీరు అందిస్తామన్నారు.చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే వ్యక్తిని కాదన్న ఆయన ఏద్దేవా చేసారు.టిడిపి అధికారం లోకి రాగానే మండల బిసిలకు సింహభాగాన్ని కేటాయిస్తామన్నారు.నాలుగు పర్యాయాలు గెలిచిన స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి బిసిలకు ఏమిచేశారో చెప్పాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ల నుండి బిసి లకు విముక్తి కలిగిస్తానన్నారు.ఎవరితోనూ వ్యక్తిగత తనకు ఎటువంటి విభేదాలు లేవని అనునిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా వున్నానని ఎప్పుడూ ఉంటానని పార్టీ గెలుపుకోసం కట్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుంటానని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖదర్ భాష,మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు,రవీంద్రారెడ్డి ,రఘుపతి నాయుడు మాజీ సర్పంచ్, రెడ్డప్ప నాయుడు,రంగారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు, హుస్సేన్ భాష మైనారిటీ నాయకుడు, రేవప్ప శివప్రసాద్ బిజెపి యువమోర్చా, వెంకట చంగయ్య, రామాంజులు, శివప్రసాద్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ, రామ్నాథ్, రమేష్ దుర్గాప్రసాద్ బెస్త సంఘం, రెడ్డి వరప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్: పెన్షన్ దారులపై ప్రభుత్వ నిర్లక్ష్యం దారుణమని రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, టిడిపి నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ పెన్షన్‌దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందరికి పెన్షన్ పంపిణి చేయాలని,ఎలక్షన్ కమిషన్ నియామ నిబంధనలకు అనుగుణంగా పంపిణి చేయించాలని, తీవ్రమైన ఎండల దృష్ట్యా ఉదయం, సాయంత్రం 7 గంటల వరకు కూడా ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండి, 1వ తేదీ పింఛను పంపిణి దృష్ట్యా ముందే సరిపడా అమౌంట్ ను బ్యాంకు నుండి తీసుకురాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని, కావాలని ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తూ అధికార పార్టీ లబ్దిపొందేందుకు పెన్షన్ దారులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం భావ్యం కాదని, వాలంటీర్లు లేకపోతే ప్రభుత్వాధికారుల ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తే ఇబ్బందేముందని, ఇకనైనా ప్రభుత్వం చౌకబారు రాజకీయాలు మాని పెన్షన్ దారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందించాలని వారు డిమాండ్ చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ సర్వం ఖాజీపేట మసీదు నందు రాష్ట్ర టీడీపీ మైనారిటీ కార్యదర్శి ఫరూఖ్ అహ్మద్ ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సం దర్భంగా పుట్ట సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఆయన అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పలహా రాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రం జాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, మనుషు లంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిగ్గింగ్‌ను ఆపగలిగితే గెలుపు మనదే

### టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందులటౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో రిగ్గింగ్ జరగకుండా ఆపడమే మన లక్ష్యం అని పులివెందుల టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. శనివారం పులివెందులలోని పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలకు శనివారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో అన్ని పోలింగ్ బూతుల్లో రిగ్గింగ్ జరగకుండా చూసే బాధ్యత టీడీపి నాయకులు కార్యకర్తలపై ఉందని రిగ్గింగ్ జరగకుంటే జగన్మోహన్ రెడ్డి ఓడిపోయే అవకాశం ఉంటుందని రిగ్గింగ్ ను పూర్తిస్థాయిలో ఆపేలా బూత్ లెవెల్ సభ్యులు చూసుకోవాలని అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో రిగ్గింగ్‌ను ఆపగలిగితే మనకే అత్యధికంగా ఓట్లు వచ్చే అవకాశం ఉంటుందని ఓటర్లను స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని మనమే తీసుకురావాలని కోరారు. టీడీపి గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని పోలింగ్ బూత్ దగ్గరికి నేనే వస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు వెంకటరామిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఫనిల్ రెడ్డి, మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుగవాసి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామపంచాయతీ తురకపల్లె గ్రామంలో రంజాన్ ఉపవాసాల సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నేతల 94 కుటుంబాలకు ఇఫ్తార్ విందు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మైనారిటీ నేతలకు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి సుబ్రహ్మణ్యం కు అల్లా అనుగ్రహం ఉం డాలని ఈ కార్యక్రమం చేశామని రంజాన్ పండుగకు ఇది పేద ముస్లిం కుటుంబాలు పండుగ జరుపుకోవాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రంజాన్ తోఫా సంక్షేమ పథకం ప్రతి ముస్లిం కుటుంబానికి అందించే వారిని వైకాపా ప్రభుత్వం వచ్చాక కనుమరుగు అయిపోయిందని ఆయన అన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు




కొండాపురం, మేజర్‌న్యూస్: కొండాపురం మండల పరిధిలోని కె.సుగుమంచి పల్లె గ్రామంలోని సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర పర్యవేక్షణలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా నగదును తరలిస్తే అటువంటి నగదును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద నిరంతర తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## రాజంపేటలో 469 మంది పి.ఓ, ఏ.పి.ఓ లకు శిక్షణ తరగతులు





రాజంపేట, మేజర్‌న్యూస్ : మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు, అన్నమయ్య జిల్లా వారి ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నందు పి.ఓ,ఏ.పి.ఓలకు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మొదట విడత ట్రైనింగ్ శిక్షణ తరగతులు రాజంపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు రిటర్నింగ్ అధికారి, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వారు 469 మంది పిఓ, ఏపిఓలకు లకు రెండు విడతలగా ఉదయం 235 మందికి మధ్యాహ్నం 234 మందికి శిక్షణ ఇవ్వటం జరిగినది. శిక్షణకు ఉదయం 235 మందికి గాను 212 మంది, మధ్యాహ్నం 234 మందికి గాను 209 మంది హాజరు అయ్యారు. ముందుగా పి.ఓ, ఏ.పి.ఓ లకు పోలింగ్ సంబందించిన పోలింగ్ హ్యాండ్ బుక్ మరియు మెటీరీయల్ అందజేశారు. అనంతరం పి. ఓ, ఏ.పి.ఓలకు ముందుగా శిక్షణ పొందియున్న మాస్టర్ ట్రైనర్స్‌చే శిక్షణ ఇవ్వడం జరిగింది. తదుపరి పి.ఓ, ఏ.పి.ఓలు ఎన్నికల ముందురోజు, ఎన్నికల రోజు మరియు ఎన్నికలు పూర్తి అగు తక్షణమే చేయవలిసిన విధులును, వీరికి వీడియో ద్వారా ప్రచరింపచేసి, మాస్టర్ ట్రైనర్స్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. తదుపరి వివరణా ఇవిఎం ఆపరేటింగ్ విధానము బౌతికంగా పి.ఓ, ఏ.పి.ఓల చే చేయించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షించి పి. ఓ, ఏ.పి.ఓలకు పలు సూచనలు ఇచ్చారు.

## అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్, ప్రధాన కార్యద ర్శి చైతల్య ల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యస్ బి అంజాద్ బాషా ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 14 వ తేదీ వరకు జయంతి వారోత్సవాలు, రాజ్యాంగం పై అవగాహనా, వకృత్వ, వ్యాస రచన పోటీలు, దళిత వాడాలలో రాజ్యాంగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు అంతేకాకుండా, పలు సేవా కార్యక్రమంలు 14 రోజుల పాటు నిర్వహించ తలపెట్టడం మంచిదని చెప్పారు. ఆ మహనీయుని పేరిట బాబాసాహెబ్ అంబేద్కర్ విశిష్టత స్కూల్ నుంచి కాలేజీ విద్యార్థుల వరకు అవగాహనా కల్పించడం గొప్ప కార్యమన్నారు ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన ఉపాధ్యక్షులు కొమ్మలపాటి లావణ్య, వసంత్,దేవరపల్లి జ్ఞాన ప్రకాశం,రాష్ట్ర అధ్యక్షుడు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణా సంగం కైవై దివాకర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,షెడ్యూల్డ్ కులాల హక్కులపరిరక్షణాసంగం,వైస్సార్సీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, జఫరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ఫిర్యాదుల నివేదిక

### కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు... 304 ఫిర్యాదులకు 301 పరిష్కారం, రూ.1,60,84,250 ల నగదు, రూ.67,17,967 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 304 ఫిర్యాదులు అందగా.. 301 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 304 ఫిర్యాదులు అందగా.. 301 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 3 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 62 ఫిర్యాదులు అందగా.. 60 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. మరి కొన్ని కేసులు ప్రోగ్రెస్‌లోవున్నాయన్నారు. కంప్లైంట్ మానిటరింగ్ యాప్,సీఈవో ద్వారా 40 ఫిర్యాదులు అందగా.. 40 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కరించబడగా 1 ప్రోగ్రెస్‌లో ఉందన్నారు. ఎన్.జి.పి.ఎస్.(1950) ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 163 ఫిర్యాదులు అందగా 163 పరిష్కరించడం జరిగిందన్నారు. సోసియల్ మీడియా ద్వారా 21 ఫిర్యాదులు అందగా 21 పరిష్కరించడం జరిగిందన్నారు. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 138 కేసులు నమోదు కాగా అందులో 65 నిజనిర్ధారణ కాగా, 72 నిరాధారమైనవిగా గుర్తించడమైనదన్నారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి 31 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రూ.1,60,84,250 ల మేర నగదు, రూ.67,17,967 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 334 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

## 1200లీటర్ల నాటు సారా ఊట ద్వంసం

కొండాపురం మేజర్‌న్యూస్: నాటు సారా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు తాళ్ళప్రొద్దుటూరు స్టేషన్ పరిధిలోని దొబ్బుడు పల్లె గ్రామ శివారులో తాళ్ళప్రొద్దుటూరు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితర ప్రాంతాలలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. నాటు సారా, ఇతర అసాంఘిక కార్యకలాపాల కట్టడి చేసే ఉద్దేశంతో నిర్వహించిన కార్డాన్ అండ్ సెర్చ్ లో పోలీస్ అదికారులు 1200 లీటర్ల నాటు సారా ఊట ను ద్వంసం చేసినట్లు తెలిపారు. ఒక్కరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు కు తెలియపరచాలని (లేదా) డయల్ 100, 112 నెంబర్లకు కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ప్రజలకు తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ నరసింహ, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వెంకట శివా , నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## ఎలీము ప్రార్ధనా మందిరంలో ఈస్టర్ వేడుకలు

### పాస్టర్ దాసరి సుధాకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: ఏసు క్రీస్తు పునరుత్థాన పండుగ సందర్భంగా నగరంలోని మాసాయిపేట ఎలీము ప్రార్ధనా మందిరం లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆ చర్చి పాస్టర్ దాసరి సుధాకర్ మాట్లాడుతూ మానవాళి పాప పరిహారం కోసం ఏసు క్రీస్తు సిలువ మీద కొట్టబడి చనిపోయి మూడవ రోజు మృత్యుంజయుడై తిరిగి లేచిన మహెూన్నతుడు క్రీస్తు ప్రభువు అని చెప్పారు తన బలి యాగం ద్వారా పాపులకు విముక్తి కలిగించిన త్యాగశీలి,పాపం రహితుడు క్రీస్తు ప్రభువని చెప్పారు ఆయన చూపిన మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని హితవు పలికారు గత 40 రోజులు ఉపవాస ప్రార్ధనలు చేసిన భక్తి మార్గంలో పయనించాలని చెప్పారు అనంతరం ఆయన అందరికీ ఈస్టర్ పండుగ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు ఇందులో మహిళలు యువకులు పాల్గొన్నారు.

## యేసు సమాధిని జయించిన సారాంశమే ఈస్టర్

### - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : యేసు సమాధిని జయించి గెలిచి.. మరణపు ముల్లును విరచిన జయ క్రీస్తు ఆరాధనలో పాల్గొనడం శుభపరిణామమని మదనపల్లె వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఆరోగ్యవరం మరియు మదనపల్లి జే.సి.యం చర్చిలలో ప్రత్యేక ప్రార్థన మరియు ఆరాధనలో యేసు సమాధిని జయించి గెలిచిన రోజు, మృతుం జయుడై లేచిన రోజు, మరణపు ముల్లును విరచిన రోజు, సమాధి యేసును బందించలేక పోయింది. మరణాన్ని జయించి తిరిగి జన్మించిన రోజే ఈస్టర్. జయ క్రీస్తు ఆరాధనలో పాల్గొని క్రైస్తవ మైనారిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు నిస్సార్ అహ్మద్, యువనాయకులు శశాంక్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి ప్రేమ, సంతోషం, సమాదానములతో కూడిన అనురాగాలతో మెలగాలని సందేశం ఇచ్చిన క్రీస్తు అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాషీ, కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ మరియు క్రిస్టియన్ మైనారిటీ సోదర, సోదరిమణులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా సౌభాగ్యం

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ధీమా



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఇందిరమ్మ రాజ్యం- ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ 9 గ్యారంటీలను గడపగడపకు తీసుకెళ్లడానికి తనవంతుగా ప్రచారాన్ని కొనసాగిస్తానని కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి సెల్ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ప్రకటించారు. ఆదివారం మదనపల్లె మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 9 గ్యారెంటీలను ప్రజలకు చేరువ చేయడానికి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రానికి 9 గ్యారెంటీలలో భాగమైన ప్రత్యేక హెూదా 10 సంవత్సారాలు, మహిళ మహాలక్ష్మి, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతులకు కనీస మద్దతు ధర, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్యోగాల భర్తీ, ఉపాధి హామీ ద్వారా కూలీలకు పని కల్పించడం, వయో వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ పెంపు, ఉచిత విద్య, ఇందిరమ్మ గృహాలు ప్రతి ఒక్కరికి వివరించడం జరిగిందని వెల్లడించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని తద్వారా కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం జరుగుతుందని తెలిపారు. ఇటు రాష్ట్రంలో వై.ఎస్.షర్మిల, అటు దేశంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దారా పారేశీ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ ప్రార్థనలు

కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగ పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు . క్రీస్తు ప్రభువు మానవాళి మనుగడకు శుభ శుక్రవారం నాడు సిలువ వేయబడి సిలువపై మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ నాడు ఆదివారం మృత్యుంజయుడై సమాధి నుండి విజయం సాధించాడని గురువులు పాస్టర్లు క్రైస్తవ మత పెద్దలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కలసపాడులో సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో క్రైస్తవులు అత్యంత ఘనంగా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు అదేవిధంగా కలసపాడులోని ఆర్ సి ఎం చర్చిలో కతోలికులు క్రీస్తు పునరుత్థాన దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ఈస్టర్ పండుగను క్రీస్తు పునరుత్థాన దినోత్సవం గా ఘనంగా జరుపుకున్నారు.

# శాంతి సమాజ నిర్మాణమే మానవత ధ్యేయం

### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు జి ఎన్ భాస్కర్ రెడ్డి

### సేవా మూర్తులను ఘనంగా సన్మానించిన సంస్థ సభ్యులు

చెన్నూరు, మేజర్‌న్యూస్:శాంతి సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ముఖ్య ధ్యేయమని ఆ దిశగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పనిచేస్తున్నారని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు జి.ఎన్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో నెలవారి సమీక్ష సమావేశం సందర్భంగా ఏర్పాటు చేశారు. సమావేశంలో మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన ఉండేలా చంద్రఓబుల రెడ్డి కుమారుడు ఉండేలా ఓబుల్ రెడ్డి ఐఐటి జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 47వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఓబుల్ రెడ్డి తల్లిదండ్రులైన చంద్రఓబుల్ రెడ్డి దంపతులకు సంస్థ సభ్యులు 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహంతో పాటు ఘనంగా సన్మానించారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు శాంతి రథం, బాడీ ప్రిజర్స్, వాహనాలు వితరణ చేసిన వారిని ఘనంగా సత్కరించారు. అదే విధంగా గత 20 సంవత్సరాలుగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఆటో బాబును వారు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి ఏటా బాగా చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు



ఇచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి సంస్థను మరింత ముందుకు తీసుకుపోయే విధంగా తమ ప్రోత్సాహాన్ని అందించాలని దీని కొరకు దాతలు అందరు కూడా సహకరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ శాశ్వత అధ్యక్షులు పి.జయభారత్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస రాజు, ఆవులబసిరెడ్డి, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: అమ్మ హెల్పింగ్ హ్యాండ్ కువైట్ మరియు వికసిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మందారం కొత్తపల్లి రవీంద్రారెడ్డి సుబ్బ లక్ష్మి కుమార్తె బోజ్జిరెడ్డి పూజిత రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దు టూరు మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానము చేయడం జరిగినది వికసిత ఫౌండేషన్ సభ్యురాలు దేవిక మాట్లాడుతూ రాజంపేట మండలం గోపాలాపురం లో ఉన్నవాళ్లు తన కూతురు పుట్టినరోజు కోసం అన్నదానం చేయడం చాలా సంతోషకరం అన్నారు ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టినరోజులు సందర్భంగా పేదవారికి అన్నదానం చేయడం చాలా మంచిది అన్నారు.

## ఆది నారాయణరెడ్డిని60 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తాం

### - మైలవరం మండల అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు



జమ్మలమడుగు. మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజక వర్గంలో మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి నీ 60 వేల మెజార్టీతో గెలిపించుకుంటామని మైల వరం మండల బిజెపి అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు అన్నారు. ఆది నారాయణ రెడ్డి అంటే అభివృద్ధి. ఆయన జమ్మలమడుగు ప్రాంతాన్ని ఫ్యాక్షన్ నుంచి ఫ్యాషన్ వైపు పయనించేలా చేశారు. ఆయన ఆధ్వర్యంలోనే జమ్మలమడుగు నియోజకవర్గ ప్రాంతంలో అభివృద్ధి జరిగింది. రోడ్లు బాగుపడ్డాయి. కనీసం రోడ్లకు డివైడర్స్ కావాలన్నా, విగ్రహాలు ఏర్పాటు చేయాలన్న, మైలవరం కాలువల ఆధునికరణకైనా, జి ఎన్ సి సి పనులు సత్వరం జరిగేలా చేసినా.. ఇవన్నీ ఆదినారాయణ రెడ్డి ఎమ్మెల్యే గా పనిచేసిన కాలంలో జరిగాయి. ఫ్యాక్షన్ ప్రాంతమైన జమ్మల మడుగులో దివంగత మంత్రి శివారెడ్డి, రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. ఆయన అన్న కుమారుడు రామ సుబ్బారెడ్డి రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. కానీ జమ్మలమడుగులో వాళ్ళు చేసిన అభివృద్ధి శూన్యం కానీ ఆదినారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా వచ్చినప్పటి నుంచి జమ్మలమడుగు అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని పని చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి పులివెందుల కంటే ఎక్కువ నిధులు జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చారు. అది ఆదినారాయణ రెడ్డి ప్రతాపం. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నారు నూటికి నూరుపాళ్ళు గత మెజార్టీ కంటే ఎక్కువగా 60 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటాం. బిజెపి పార్టీకి కమలం గుర్తు లేకుండా ఐదు గ్రామపంచాయతీ గెలిపించుకున్న సత్తా ఆదినారాయణ రెడ్డి ఉంది. ఆదినారాయణ వ్యక్తి గొప్ప నాయకుడు. జమ్మలమడుగులో బిజెపి తరపున పోటీ చేయబోతున్నారు. కచ్చితంగా గెలుపు ఆయనదే. అత్యధిక మెజారిటీ ఆయనదే అని మైలవరం మండల అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు అన్నారు.

## ఎలీము ప్రార్థనా మందిరం లో ఈస్టర్ వేడుకలు

### కృపా మయుడు ఏసు క్రీస్తు

### పాస్టర్ దాసరి సుధాకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: ఏసు క్రీస్తు పునరుత్థాన పండుగ సందర్భంగా నగరంలోని మాసాయిపేట ఎలీము ప్రార్థనా మందిరం లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆ చర్చి పాస్టర్ దాసరి సుధాకర్ మాట్లాడుతూ మానవాళి పాప పరిహారం కోసం ఏసుక్రీస్తు సిలువ మీద కొట్టబడి మూడవ రోజు తిరిగి లేచిన మహెూన్నతు క్రీస్తు ప్రభువు చెప్పారు తన బలి యాగం ద్వారా పాపులకు విముక్తి కలిగించిన త్యాగశీలి,పాపం రహితుడు క్రీస్తు ప్రభువని చెప్పారు ఆయన చూపిన మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని హితవు పలికారు గత 40 రోజులు ఉపవాస ప్రార్థనలు చేసిన భక్తి మార్గంలో పయనించాలని చెప్పారు అనంతరం ఆయన అందరికీ ఈస్టర్ పండుగ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు ఇందులో మహిళలు యువకులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లికి పుష్పాలంకరణ



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: చింత కొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో మూడవ ఆదివారం సందర్భంగా ఉదయం నుంచి శ్రీ గంగమ్మ తల్లికి అలంకరించిన సుమంగళి చిహ్నాలు అయిన గాజుల ప్రసాదము వితరణ ఘనంగా జరిగిందని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.బి.విశ్వనాథ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహక అధికారి పి. సురేష్ కుమార్ రెడ్డి లు అన్నారు వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి గాజులను ప్రసాదముగా పొందారని చెప్పారు

## యేసు సమాధిని జయించిన సారాంశమే ఈస్టర్

**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : యేసు సమాధిని జయించి గెలిచి.. మరణపు ముల్లును విరచిన జయ క్రీస్తు ఆరాధనలో పాల్గొనడం శుభపరిణామమని మదనపల్లె వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఆరోగ్యవరం మరియు మదనపల్లి జే.సి.యం చర్చిలలో ప్రత్యేక ప్రార్థన మరియు ఆరాధనలో యేసు సమాధిని జయించి గెలిచిన రోజు, మృతుం జయుడై లేచిన రోజు, మరణపు ముల్లును విరచిన రోజు, సమాధి యేసును బందించలేక పోయింది. మరణాన్ని జయించి తిరిగి జన్మించిన రోజే ఈస్టర్. జయ క్రీస్తు ఆరాధనలో పాల్గొని క్రైస్తవ మైనారిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు నిస్సార్ అహ్మద్, యువనాయకులు శశాంక్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి ప్రేమ, సంతోషం, సమాదానములతో కూడిన అనురాగాలతో మెలగాలని సందేశం ఇచ్చిన క్రీస్తు అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాషీ, కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ మరియు క్రిస్టియన్ మైనారిటీ సోదర, సోదరిమణులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా సౌభాగ్యం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ధీమా**



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఇందిరమ్మ రాజ్యం- ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ 9 గ్యారంటీలను గడపగడపకు తీసుకెళ్లడానికి తనవంతుగా ప్రచారాన్ని కొనసాగిస్తానని కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి సెల్ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ప్రకటించారు. ఆదివారం మదనపల్లె మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 9 గ్యారెంటీలను ప్రజలకు చేరువ చేయడానికి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రానికి 9 గ్యారెంటీలలో భాగమైన ప్రత్యేక హోదా 10 సంవత్సారాలు, మహిళ మహాలక్ష్మి, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతులకు కనీస మద్దతు ధర, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్యోగాల భర్తీ, ఉపాధి హామీ ద్వారా కూలీలకు పని కల్పించడం, వయో వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ పెంపు, ఉచిత విద్య, ఇందిరమ్మ గృహాలు ప్రతి ఒక్కరికి వివరించడం జరిగిందని వెల్లడించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని తద్వారా కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం జరుగుతుందని తెలిపారు. ఇటు రాష్ట్రంలో వై.ఎస్.షర్మిల, అటు దేశంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించు కుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దారా పారేశీ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ ప్రార్థనలు

కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగ పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు . క్రీస్తు ప్రభువు మానవాళి మనుగడకు శుభ శుక్రవారం నాడు సిలువ వేయబడి సిలువపై మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ నాడు ఆదివారం మృత్యుంజయుడై సమాధి నుండి విజయం సాధించాడని గురువులు పాస్టర్లు క్రైస్తవ మత పెద్దలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కలసపాడులో సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో క్రైస్తవులు అత్యంత ఘనంగా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు అదేవిధంగా కలసపాడులోని ఆర్ సి ఎం చర్చిలో కతోలికులు క్రీస్తు పునరుత్థాన దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ఈస్టర్ పండుగను క్రీస్తు పునరుత్థాన దినోత్సవం గా ఘనంగా జరుపుకున్నారు.

# శాంతి సమాజ నిర్మాణమే మానవత ధ్యేయం

**మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు జి ఎన్ భాస్కర్ రెడ్డి**

**సేవా మూర్తులను ఘనంగా సన్మానించిన సంస్థ సభ్యులు**



చెన్నూరు, మేజర్‌న్యూస్:శాంతి సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ముఖ్య ధ్యేయమని ఆ దిశగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పనిచేస్తున్నారని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు జి.ఎన్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో నెలవారి సమీక్ష సమావేశం సందర్భంగా ఏర్పాటు చేశారు. సమావేశంలో మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన ఉండేలా చంద్రఓబుల రెడ్డి కుమారుడు ఉండేలా ఓబుల్ రెడ్డి ఐఐటి జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 47వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఓబుల్ రెడ్డి తల్లిదండ్రులైన చంద్రఓబుల్ రెడ్డి దంపతులకు సంస్థ సభ్యులు 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహంతో పాటు ఘనంగా సన్మానించారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు శాంతి రథం, బాడీ ఫ్రిజర్స్, వాహనాలు వితరణ చేసిన వారిని ఘనంగా సత్కరించారు. అదే విధంగా గత 20 సంవత్సరాలుగా అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వ హిస్తున్న ఆటో బాబును వారు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి ఏటా బాగా చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు ఇచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి సంస్థను మరింత ముందుకు తీసుకుపోయే విధంగా తమ ప్రోత్సాహాన్ని అందించాలని దీని కొరకు దాతలు అందరు కూడా సహకరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ శాశ్వత అధ్యక్షులు పి.జయభారత్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస రాజు, ఆవులబసిరెడ్డి, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: అమ్మ హెల్పింగ్ హ్యాండ్ కువైట్ మరియు వికసిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మందారం కొత్తపల్లి రవీంద్రారెడ్డి సుబ్బ లక్ష్మి కుమార్తె బోజ్జిరెడ్డి పూజిత రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దు టూరు మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానము చేయడం జరిగినది వికసిత ఫౌండేషన్ సభ్యురాలు దేవిక మాట్లాడుతూ రాజంపేట మండలం గోపాలాపురం లో ఉన్నవాళ్లు తన కూతురు పుట్టినరోజు కోసం అన్నదానం చేయడం చాలా సంతోషకరం అన్నారు ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టినరోజులు సందర్భంగా పేదవారికి అన్నదానం చేయడం చాలా మంచిది అన్నారు.

## ఆది నారాయణరెడ్డిని60 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తాం

**- మైలవరం మండల అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు**



జమ్మలమడుగు. మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజక వర్గంలో మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి నీ 60 వేల మెజార్టీతో గెలిపించుకుంటామని మైల వరం మండల బిజెపి అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు అన్నారు. ఆది నారాయణ రెడ్డి అంటే అభివృద్ధి. ఆయన జమ్మలమడుగు ప్రాంతాన్ని ఫ్యాక్షన్ నుంచి ఫ్యాషన్ వైపు పయనించేలా చేశారు. ఆయన ఆధ్వర్యంలోనే జమ్మలమడుగు నియోజకవర్గ ప్రాంతంలో అభివృద్ధి జరిగింది. రోడ్లు బాగుపడ్డాయి. కనీసం రోడ్లకు డివైడర్స్ కావాలన్నా, విగ్రహాలు ఏర్పాటు చేయాలన్న, మైలవరం కాలువల ఆధునికరణకైనా, జి ఎన్ సి సి పనులు సత్వరం జరిగేలా చేసినా.. ఇవన్నీ ఆదినారాయణ రెడ్డి ఎమ్మెల్యే గా పనిచేసిన కాలంలో జరిగాయి. ఫ్యాక్షన్ ప్రాంతమైన జమ్మల మడుగులో దివంగత మంత్రి శివారెడ్డి, రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. ఆయన అన్న కుమారుడు రామ సుబ్బారెడ్డి రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. కానీ జమ్మలమడుగులో వాళ్ళు చేసిన అభివృద్ధి శూన్యం కానీ ఆదినారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా వచ్చినప్పటి నుంచి జమ్మలమడుగు అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని పని చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి పులివెందుల కంటే ఎక్కువ నిధులు జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చారు. అది ఆదినారాయణ రెడ్డి ప్రతాపం. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నారు నూటికి నూరుపాళ్ళు గత మెజార్టీ కంటే ఎక్కువగా 60 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటాం. బిజెపి పార్టీకి కమలం గుర్తు లేకుండా ఐదు గ్రామపంచాయతీ గెలిపించుకున్న సత్తా ఆదినారాయణ రెడ్డి ఉంది. ఆదినారాయణ వ్యక్తి గొప్ప నాయకుడు. జమ్మలమడుగులో బిజెపి తరఫున పోటీ చేయబోతున్నారు. కచ్చితంగా గెలుపు ఆయనదే. అత్యధిక మెజారిటీ ఆయనదే అని మైలవరం మండల అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు అన్నారు.

## ఏలీము ప్రార్థనా మందిరం లో ఈస్టర్ వేడుకలు

**కృపా మయుడు ఏసు క్రీస్తు**

**పాస్టర్ దాసరి సుధాకర్**



కడప సిటి, మేజర్‌న్యూస్: ఏసు క్రీస్తు పునరుత్థాన పండుగ సందర్భంగా నగరంలోని మాసాయిపేట ఏలీము ప్రార్థనా మందిరం లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆ చర్చి పాస్టర్ దాసరి సుధాకర్ మాట్లాడుతూ మానవాళి పాప పరిహారం కోసం ఏసుక్రీస్తు సిలువ మీద కొట్టబడి మూడవ రోజు తిరిగి లేచిన మహోన్నతు క్రీస్తు ప్రభువు చెప్పారు తన బలి యాగం ద్వారా పాపులకు విముక్తి కలిగించిన త్యాగశీలి,పాపం రహితుడు క్రీస్తు ప్రభువని చెప్పారు ఆయన చూపిన మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని హితవు పలికారు గత 40 రోజులు ఉపవాస ప్రార్థనలు చేసిన భక్తి మార్గంలో పయనించాలని చెప్పారు అనంతరం ఆయన అందరికీ ఈస్టర్ పండుగ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు ఇందులో మహిళలు యువకులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లికి పుష్పాలంకరణ



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: చింత కొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో మూడవ ఆదివారం సందర్భంగా ఉదయం నుంచి శ్రీ గంగమ్మ తల్లికి అలంకరించిన సుమంగళి చిహ్నాలు అయిన గాజుల ప్రసాదము వితరణ ఘనంగా జరిగిందని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.బి.విశ్వనాధ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహక అధికారి పి. సురేష్ కుమార్ రెడ్డి లు అన్నారు వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి గాజులను ప్రసాదముగా పొందారని చెప్పారు